

# స్వయం సహాయక సంఘాల ద్వారా పెట్రోల్ బంకుల నిర్వహణ

- మారుమూల గ్రామాలలో ప్రతి ఇంటికి త్రాగునీరు అందాలి..
- వీడియో కాన్ఫరెన్‌లో కలెక్టర్

16వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

బుధవారం 05, మార్చి 2025 16 పేజీలు



# నేటి నుంచి.. ఇంటర్ పరీక్షలు

ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు

జిల్లాలో72 పరీక్ష కేంద్రాలు

పరీక్షకు హాజరుకానున్న మొత్తం విద్యార్థులు 36,660

ప్రథమ సంవత్సరం 17783 మంది, ద్వితీయ సంవత్సరం 18877 మంది విద్యార్థులు

పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

2వ పేజీలో...

## గంట ముందు నుంచే పరీక్ష హాల్లోకి అనుమతి

పరిసరాలలో జిరాక్స్ కేంద్రాలను మూసి ఉంచాలని తెలియజేసారు. ఏవైనా ఇబ్బందులు ఎదురైతే జిల్లా కాంట్రోల్ రూమ్ నెంబర్ 9948904023 ని సంప్రదించేందుకు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ కళాశాలల్లో 17, ప్రభుత్వ పాఠశాలు జడ్పీహెచ్ఎస్ ఇందిరా నగర్ , జడ్పీహెచ్ఎస్ రోటరీ నగర్, ఇంజనీరింగ్ కళాశాలలు 02, ప్రైవేట్ లో 35, ప్రభుత్వ అనుబంధ కళాశాలల్లో 15, ప్రవేట్ స్కూల్ 01 పరీక్షా కేంద్రాలను కేటాయించారు.

**ఖమ్మం విద్యా విభాగం మార్చి 4, ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు నేటి నుండి ప్రారంభం కన్నున్నాయి. ఈనెల 5 నుండి 25 వరకు పరీక్షలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి కే. రవి బాబు వెల్లడించారు. ఈ పరీక్షలు ఉదయం 9 నుండి 12 గంటల వరకు జరగనుండగా విద్యార్థులను 8 గంటలనుండి అనుమతిస్తామని తెలిపారు. విద్యార్థులు ముందుగానే కేంద్రాలను సరిచూసుకొని నిర్ణిత సమయానికి హాజరు కావాలని సూచించారు. పరీక్షకు హాజరైయ్యే విద్యార్థులు హాల్ టిక్కెట్ల విషయం లో టిజిబిఐఈ వెబెసైట్ నుండి హాల్ టిక్కెట్లు డౌన్లోడ్ చేసుకొని కళాశాల ప్రిన్సిపాల్ సంతకం లేకుండా పరీక్షకు హాజరు కావచ్చని తెలియజేసారు. ఖమ్మం జిల్లా లో ఈసారి 72 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు .ఈ పరీక్షలకు మొత్తం 36,660 మంచి విద్యార్థులు పరీక్షలకు వీరిలో ప్రధమ సంవత్సరం 17,783 మంది విద్యారులు, ద్వితీయ సంవత్సరం 18877 మంది విద్యారులు హాజరు కానున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంచారు.

# తెరపైకి.. యాష్ మాఫియా



- పుష్ప సినిమాను తలపిస్తున్న బూడిద వ్యవహారం
- ల్యాండ్.. సాండ్ మాఫియాను మించిన బూడిద మాఫియా
- త్రిమూర్తులకు అండదండగా ఆ శాఖ మంత్రి, ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రజాప్రతిని
- రోజుకు 8 నుంచి 12 లక్షల విలువగల బూడిద లిఫ్టింగ్
- మంత్రి ఇలాకాలో డీల్ కుదిరితే అధికారులకు గ్రీన్ సిగ్నల్
- మంత్రికి, బూడిద కాంట్రాక్టర్లకు మీడియేటర్‌గా ఓ ప్రజాప్రతినిధి

## త్రిమూర్తుల కనుసన్నల్లోనే రూ. కోట్ల కేటీపీఎస్ బూడిద వ్యాపారం

**పాల్వంచ, ప్రభాతవార్త:** "బూడిద మాఫియా... ఏంటీ ఈ పేరు కొత్తగా అనిపిస్తుందా... ఇప్పటి వరకు మనం ల్యాండ్ మాఫియా... సాండ్ మాఫియా... మట్టి మాఫియా.. ఇలాంటివి విన్నాం.. చూశాం.. కానీ ఇదేంటి యాష్ మాఫియా అని అనుకుంటున్నారు... ఈ మాఫియాల్లో రాని లాభాలు బూడిద మాఫియాలో వస్తున్నాయంటే ఆశ్చర్యం కలుగుతుంది కదా... ఇది ఎవరికీ తెలియని నిజాలు...

2వ పేజీలో...





2వ పేజీలో...

# ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు విశ్వాసం కల్పించాలి

**కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**వైద్య శాఖ ప్రజలకు సేవా దృక్పథంతో పని చేయాలి**

**ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది విధులకు సకాలంలో హాజరు కావాలి**

**ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, మార్చి 04, ప్రభాతవార్త** ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలలో విశ్వాసం కల్పించాలని, ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్య శాఖ సేవా దృక్పథంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని మంగళవారం జిల్లా కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు. ప్రధాన ఆస్పత్రిలోని క్యాజువాలిటి, వెయిటింగ్ హాల్,

# నేటి నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి..)

72 పరీక్ష కేంద్రాలలో 72 మంది చీఫ్ సూపర్డెంట్ లు, మరో 72 మంది డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, ఫ్లైయింగ్ స్క్వాడ్ 5, సిట్టింగ్ స్ స్క్వాడ్ 5 చొప్పున ఒక టీంలో పదిమంది సభ్యులతో కూడిన టీమ్ ల కను ఏర్పాటు చేశారు. జిల్లాలో 131 కళాశాల నుంచి విద్యార్థులు హాజరవుతుండగా, పరీక్ష రాసిన జవాబు పత్రాలు ఖమ్మంలోని నయాబజార్ కళాశాల లో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూములకు చేరుకుంటాయి . అక్కడి నుండి వివిధ జిల్లాలకు పేపర్ వాల్యుయేషన్ కోసం అధికారులు తరలించనున్నారు.

ట్రాఫిక్ దృష్టిలో పెట్టుకొని ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి :

ఖమ్మం నగరంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉన్న నేపథ్యంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు ముందుగానే పరీక్ష కేంద్రాలను గుర్తించి ఆయా సెంటర్లకు నిర్దేశించిన సమయాన్ని కంటే గంట ముందే పరీక్ష హాల్లోకి వెళ్లే విధంగా ఏర్పాట్లు చేసుకోవాల్సిన అవసరం ఉంది. వాహనాలను ముందుగానే సిద్ధం చేసుకుని అవి సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో ఒకటికి రెండుసార్లు చూసుకొని, ట్రాఫిక్ లేని మార్గం నుంచి అనుకున్న సమయం కంటే గంట ముందే పరిచయంలకు చేరుకునే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలి. ఇతర వాహనాలపై ఆధారపడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆటోలు పై వచ్చే విద్యార్థులు ట్రాఫిక్ లో చిక్కుకోకుండా ఉండేందుకు అనుకున్న సమయం కంటే ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవడం ఉత్తమం. ప్రతి విద్యార్థి తప్పకుండా మీ వెంట తల్లిదండ్రులు లేదా ఇతర సహాయకులు ఎవరో ఒకరు ఉండే విధంగా చూసుకోవడం అదేవిధంగా హాల్ టికెట్ కేంద్రంలోకి వెళ్లే వరకు భద్రపరచుకోవటం అతి ముఖ్యమైన అంశంగా పరిగణించాలి. విద్యార్థులు వత్తిడి కి గురి కాకుండా ప్రశాంతమైన వాతావరణం లో పరీక్షలు రాసే విధంగా ఉండాలి. హడావుడిగా సమయం అయిపోతుందని పరుగులు తీసి రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా ఉండాలి. పరీక్ష పత్రంలో పొందుపరిచిన ప్రతి ప్రశ్నకు జవాబు రాసే విధంగా ఉండాలి. కేటాయించిన మూడు గంటల సమయాన్ని సంపూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి. తల్లిదండ్రులు కన్న కలలను సాకారం చేసేందుకు ప్రతి విద్యార్థి కూడా ఉత్తమ మార్కులు సాధించేందుకు పోటీపడి పరీక్షలు రాయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆల్ ద బెస్ట్..!!



# ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు విశ్వాసం కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి..)

ల్యాబ్, డయాగ్నొస్టిక్ సెంటర్, ఎంపిహెచ్ డబ్ల్యు. ట్రైనింగ్ సెంటర్, ఎంసిహెచ్, ఓపి, ఇన్ పెషెంట్ వార్డు, అవుట్ పేషేంట్ వార్డు, గుండె సంబంధిత సెంటర్, కళ్ల చిక్సిత కేంద్రం, గర్భిణీ స్త్రీల వార్డ్, మైత్రి ట్రాన్స్ క్లినిక్, మందులు, సరుకులు నిల్వ చేసే స్టోర్ రూమ్ లను కలెక్టర్ పరిశీలించారు. సిబ్బంది వివరాలు, మందులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ అందుబాటులో ఉంటూ, మెరుగైన వైద్య సేవలు అందించాలని, మందుల నిల్వలు సరిపడా ఉండే విధంగా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రిలో రోగులకు అందుబాటులో ఉండాలని తెలుపుతూ, ఆసుపత్రిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ అధికారులతో కలిసి ఆసుపత్రి మొత్తం తిరిగి నూతనంగా నిర్మిస్తున్న భవనాలను పరిశీలించారు. కావలసిన వసతి ఏర్పాట్లపై, పార్కింగ్, టాయిలెట్స్ నిర్మాణాల కోసం అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. దివ్యాంగులచే నిర్వహిస్తున్న పెయిడ్ పార్కింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. మహిళా శక్తి పథకంలో భాగంగా హాస్పటల్ లో నడుపుతున్న క్యాంటీన్ ను కలెక్టర్ సందర్శించారు. నిర్వాహకులతో ముచ్చటించారు. వైద్య కోసం వచ్చే వారికి, వారి సహాయకులకు మంచి రుచికరమైన భోజనాన్ని అందించాలన్నారు. ప్లాస్టిక్ వస్తువులను ఉపయోగించవద్దని సూచించారు. ఆనతరం హాస్పటల్ లో రోగులకు, వారి సహాయకులకు సత్యసాయి సేవా అన్నదానం కార్యక్రమంలో కలెక్టర్ భోజనం వడ్డించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. ఆసుపత్రికి వచ్చే రోగులతో సిబ్బంది మర్యాదగా ప్రవర్తించడం, సేవా దృక్పథంతో పని చేయడం వైద్య శాఖలో చాలా అవసరమని అన్నారు. ఆసుపత్రిలో రోగులకు అందించే పౌష్టికాహారం, భోజనం రుచికరంగా, పౌష్టికాహారంతో కూడుకున్నదై ఉండాలని అధికారులకు సూచించారు.ఆసుపత్రిలో మందుల రికార్డులు, ఇతర రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఆస్పత్రిలో పారిశుధ్య నిర్వహణ పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అధికారులకు వివరించారు. హాస్పిటల్ నందు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తెస్తున్నామని అన్నారు. అసంక్రమిత వ్యాధుల నివారణ కార్యక్రమం క్రింద జిల్లా ఆసుపత్రిలో ఎన్.సి.డి. క్లినిక్ విభాగం ఏర్పాటు చేసి రక్తపోటు, వృద్ధాప్య సేవలు, మానసిక సమస్యలు, కిడ్నీ, కాలేయ సమస్యలు, నోటి సమస్యలు, క్యాన్సర్, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు, పక్షవాత నివారణకు వైద్య సౌకర్యాలు కల్పించమని తెలిపారు. కలెక్టర్ వెంట జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఎల్. కిరణ్ కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ బి. కిరణ్, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెరపైకి 'యాష్' మాఫియా...

(మొదటి పేజీ తరువాయి..)

బూడిదను అమ్ముకుంటే ఇన్ని డబ్బులొస్తాయా అని నోరెళ్లబెట్టుకోకండి.. ఎందుకంటే అదే నిజం కాబట్టి... అయితే ఇప్పుడిప్పుడే ఆ విషయం తెరపైకి వస్తోంది.. బూడిద మాఫియా చేయడం ఏంటి... కేటీపీఎస్ యాజమాన్యం టెండర్లు నిర్వహించి కాంట్రాక్టర్‌కు అప్పగిస్తుంది కదా అని అంటారా..? అయితే అందరికీ తెలిసింది అదే.. కానీ దాని వెనుక ఎంతో జరుగుతోంది... అసలు మంత్రి స్థాయిలో ఈ మాఫియాకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారంటే అర్ధమవుతోంది కదా... ఏ రేంజ్‌లో.. ఎంత మేరకు మాఫియా జరుగుతుందో అని పలువురు చెప్పుకుంటున్నారు...

చాలా మందికి తెలుసు పుష్ప సినిమా తరహాలో అచ్చం ఇక్కడ కూడా అదే జరుగుతోందని చెప్పక తప్పడం లేదు. పైకి కనిపించేదంతా మామూలే... అసలు కథ మొత్తం తెరవెనుక జరుగుతోంది... జిల్లాకు చెందిన ఓ మంత్రితో పాటు ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రజాప్రతినిదుల హస్తం ఇందులో ఉంది. వారే ఈ మాఫియాకు ఆజ్యం పోస్తున్నారు. వారే దగ్గరుండి ఈ మాఫియాను నడిపిస్తున్నారనడంలో ఎలాంటి సందేహం లేదంటూ పలువురు చెప్పుకుంటున్నారు. అసలే వారికి కాకుండా వేరే వారికి, కేవలం వీరికి అనుకూలంగా ఉన్న వారికి మాత్రమే టెండర్లను ఇప్పించడంతో పాటు వారి హయంలోనే కోట్ల రూపాయలు గడిస్తున్నారని పలువురు చెప్పుకుంటున్నారు. పుష్ప సినిమాలో ఏ విధంగా అయితే చందనం స్మగ్లింగ్ జరిగిందని చూపించారో అచ్చం ఇక్కడ కూడా బూడిద స్మగ్లింగ్ జరుగుతోందని దీని గురించి పూర్తిగా తెలిసిన వారు చెప్పకనే చెప్తున్నారు.

- పుష్ప సినిమాను తలపిస్తున్న బూడిద వ్యవహారం...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ కేటీపీఎస్‌లో బూడిద దందాపాల్వంచ టౌన్, రురల్ లో విస్తరించి ఉన్న కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ 5,6,7, ఓల్డ్ ప్లాంట్ నుండి విద్యుత్ తయారీ అనంతరం రెండు రకాల బూడిద వస్తుంది. ఒకటి పాండ్ యాష్, రెండు బాటమ్ యాష్‌గా వస్తుంది. గతంలో ఈ రెండు రకాల యాష్‌ను పాల్వంచ లోని చాల మంది కాంట్రాక్టర్ లు జెన్కో నియమ నిబంధనలకు అనుగుణంగా టెండర్లు దక్కించుకొని జెన్కో వారు నిర్ణయించిన రేటును టన్నుకు ఇంత అని ముందే డబ్బులు డిపాజిట్ చేసి బూడిద తొలకలు తోలుకునే వారు. కేటీపీఎస్‌చుట్టు ఉండే కరకవాగు, పూనుకుల, పుల్లాయిగూడెం, సూరారం గ్రామాలు 1/70 యాక్ట్ పరిధిలో ఉన్నాయని, ఈ గ్రామాలకు చెందిన ముగ్గురు గిరిజన కాంట్రాక్టర్లు కేటీపీఎస్ చుట్టు ఉండే కాలుష్య ప్రభావిత గ్రామాలు అయిన కారకవాగు పూనుకుల సూరారం పుల్లాయిగూడెం గ్రామాలకు చెందిన గిరిజన కాంట్రాక్టర్లకే బూడిద తోలుకునే అనుమతులు ఇవ్వాలని రాష్ట్ర హై కోర్టు లో 20.04.2023న డబ్ల్యూపీ 11261/2023 కేసు వేసినారు. ఆ కేసులో కేటీపీఎస్ ప్రభావిత గ్రామాల్లోని అర్హత కలిగిన గిరిజనులకే ఇవ్వాలని కోర్టు 4.04.2024 న తీర్పు ఇచ్చినది. దానికి అనుగుణంగా ప్రవవిత గ్రామాలకు చెందిన 13 మంది గిరిజన కాంట్రాక్టర్లు ఆ తీర్పుకు అనుగుణంగా యాష్ తరలింపు కాంటాక్టర్ పనులు కేటాయించాలని హై కోర్టు లో జెన్కో అధికారుల మీద 13.11.2024 కేసు వేసినారు. ఈ కేసులో ఇదివరకు ముగ్గురు గిరిజనులకు యాష్ తరలింపు కేటాయించాలన్న తీర్పు వీరికి కూడ వర్తిస్తుందని, 18.11.2024 హై కోర్టు తీర్పు ఇచ్చినది.

- మంత్రి ఇలాకాలో డీల్ కుదిరితే అధికారులకు గ్రీన్ స్నిగల్...

కానీ ఈ 13 మందికి కోర్టు తీర్పు వచ్చింది కానీ అధికార పార్టీకి చెందిన పెద్దలను కలవక పోవడం తో ఆగ్రహించిన పెద్దలు మొదట కోర్టు కు పోయి ఆర్డర్ తెచ్చుకున్న కాంట్రాక్టర్లు ఆ మంత్రి, ప్రజాప్రతినిధులతో మాట్లాడుకొని డీల్ కుదిరించుకోవడంతో వారికి ఆర్డర్ వచినప్పడినుండి భారీ ఎత్తున రోజుకు 8 లక్షల నుండి 12 లక్షల విలువ గల బూడిద తోలుతున్నారు. వీటి అన్నిటికి ఒక సిండికేటు కార్యాలయం కూడ ఓపెనింగ్ చేసినారు. కానీ మిగిలిన వారు ఆ పెద్ద తలకాయలను కలవకపోవడంతో వీరికి కొన్ని అర్హతలు లేవని వీరి పై మల్లి వారి అనుచరులతో కోర్టు లో కేసు వేయించి నానా ఇబ్బందులు పెట్టుతున్నారు. ఇవన్నీ గమనించిన కొందరు గిరిజన కాంట్రాక్టర్లు ఇస్తే అర్హతలు ఉన్న అందరికి అవకాశం కల్పించాలి లేక పోతే వారి ముగ్గురివి కూడ అపి వెయ్యాలని హై కోర్టు లో 06.01.2025 న డబ్ల్యూపీ 568/2025 కేసు వేసినారు. ఈ కేసులో ఆ త్రిమూర్తులు అపి వెయ్యాలని కోర్టు 29.01.2025 న తీర్పు ఇచ్చినది. కానీ ఆ త్రిమూర్తులకు సాక్షాత్తు ఆ శాఖ మంత్రి వర్యులు అధికార పార్టీ కి చెందిన ప్రజాప్రతినిధులు సహకారం ఉండటంతో ఒక్క రోజు తొలకలు అపి ఆ వెంటనే జెన్కో ఉన్నత అధికారుల ఒత్తిడితో మళ్లీభారీ తొలకలు మొదలు పెట్టినారు. వారికీ మల్లి కోర్టు ఆర్డర్ వచ్చినదో లేదో ఆ భగవంతుడికే తెలియాలి. ఈ విషయం మిగిలిన కాంట్రాక్టర్లు స్థానిక జెన్కో అధికారులను అడిగితే సమాధానం లేదు. కేటీపీఎస్ బూడిద తోలుకోవడానికి అన్ని అర్హతలు ఉన్న సుమారు 31 మంది గిరిజన కాంట్రాక్టర్లు కోర్టుకు పోయి ఆర్డర్ తెచ్చుకున్న సరే సిండికేట్‌లో కలవక పోతే ఆ నాయకుల వాటా తేల్చకపోతే ఏ కోర్టు కు పోయిన ఫలితం లేదు అని ఆ త్రిమూర్తులు బహిరంగంగా చెప్పుతున్నారు.

# సమ్మర్ వాటర్ ప్లాన్ సిద్ధం చేయాలి

## కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశం

**ఖమ్మం కార్పొరేషన్ మార్చి 4 ప్రభాత వార్త**

ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయం నందు సమ్మర్ యాక్షన్ ప్లాన్ కొరకు మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య మంగళవారం



ఇంజనీరింగ్ అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసి,సమ్మర్ యాక్షన్ ప్లాన్ గత సంవత్సరం ఏ ప్రాంతంలో నీటి కొరత ఏర్పడిందో ఏ ప్రాంతాల్లో నీటి కొరత ఉందో సమ్మర్ యాక్షన్ ప్లాన్స్ ఇవ్వమని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.వాటర్ ట్యాంకర్ల కొరత లేకుండా సరిపడా వాటర్ ట్యాంకర్ ను సిద్ధం గా ఉంచమని ఇంజనీరింగ్ అధికారులు సూచనలు ఇవ్వడం జరిగింది. కుక్కలు మరియు పక్షులకు ఎండాకాలం లో నీటి కుండలను డివిజన్ పరంగా ఏర్పాటు చేయాలని మొక్కలు ఎక్కడ ఎండకుండా కాపాడడానికి సరిపడా నీటి సప్లై చేసేలా యాక్షన్ ప్లాన్ రెడీ చేసుకోవాలని హార్టికల్చర్ ఆఫీసర్ కి ఆదేశాలు ఇవ్వడం జరిగింది ఈ సమావేశంలో ఇంజనీరింగ్ ఎస్సీ రంజిత్ కుమార్, డిఇ శ్రీనివాస్, హార్టికల్చర్ ఆఫీసర్ రాధిక, ఇతర ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# మమతా రోడ్డు చౌరస్తాలో బంగారం అపహరణ

**క్రైమ్ ఖమ్మం మార్చి 4 ప్రభాతవార్త**

ఒంటరిగా నిలబడి ఉన్న మెడలో నుంచి బలవంతంగా బంగారపు గొలుసు ముక్కను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించిన సంఘటన ఇది, ఖానాపురం హవేలీ పోలీసులకథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి, మమతా రోడ్డు చౌరస్తాలోని వి ఆర్ కె సిల్క్స్ వెనకవైపు రాధాకృష్ణ నగర్ రోడ్ నెంబర్ వన్ ప్రాంతంలో నివసిస్తున్న నున్న లత దొంగల బారిన పడింది, సోమవారం రాత్రి 7:30 గంటల సమయంలో ఆమె హోండా యాక్టివ్ వాహనంపై తన ఇంటికి మమతా రోడ్ లోని బాలాజీ మెకానిక్ షాప్ పక్క నుండి వెళుతుండగా ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు రెక్కీ నిర్వహించారు, బాలాజీ మెకానిక్ షాప్ పక్కన ఉన్నటువంటి సిసి రోడ్డు మార్గంలో చీకట్లో ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులుగా గుర్తించి న పోలీసులు ఆ కోణంలో విచారణ చేపట్టారు, పంచాయతి రాజ్ శాఖ కార్యాలయంలో నాలుగో తరగతి ఉద్యోగిగా పని చేస్తున్న లత ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

# మాజీ మంత్రి వెంకటరెడ్డి సేవలు ఎన్నటికి మరువలేం



## వర్ధంతి సభలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఎంపి పోరిక బలరాం నాయక్, రాంరెడ్డి గోపాల్‌రెడ్డి

కామేపల్లి, మార్చి 4 ప్రభాతవార్త: బడుగు, బలహీన వర్గాల హృదయాలలో ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి రామ్‌రెడ్డి వెంకట్‌రెడ్డి చెరగని ముద్ర వేశారని మహాబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య అన్నారు. దివంగత మంత్రి వెంకట్‌రెడ్డి 9వ, వర్ధంతిని కామేపల్లి మండలం కొత్తలింగాల క్రాస్ రోడ్‌లోని ఆయన విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాలులర్పించారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ... నిత్యం ప్రజా సమస్యలను తన ఏజెండాగా చేసుకుని ప్రజలతోనే గడిపేవాడన్నారు. లంబాడీల తండాల్లో మౌలిక వసతుల కల్పనకు విశేషంగా కృషి చేశారని లంబాడి వెంకన్నగా తద్వారా గిరిజన



ప్రజలు పిలుచుకున్నారని వారు తెలిపారు. అలాంటి నేత మన మధ్య లేకపోవటం బాధాకరమని ఆయన ఆశయాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందుకు తీసుకెళ్ళాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి వివరించాలన్నారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ఎస్ నేతలు అప్పుల కుప్పగా మార్చారని ఆరోపించారు. దానిని గాడిలో పెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం పట్ల వివక్షత చూపుతోందని, ఆ విధానాన్ని మార్చుకొని అధిక నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,



వెంకట్‌రెడ్డి సోదరులు రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, రాంరెడ్డి కృష్ణరెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రామ్‌రెడ్డి చరణ్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కామేపల్లి సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, మండల పార్టీ ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నంద్యాల రవీందర్‌రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోత్ సుజాత మంగీలాల్, కామేపల్లి, కొండాయిగూడెం సొసైటీ చైర్మన్‌లు పుచ్చకాయల వీరభద్రం, ధనియాకుల హన్మంతరావు, సుజాతనగర్ మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి శేఖర్, బల్లెపల్లి మాజీ సర్పంచ్ భాషా, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ బొందయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, రాంరెడ్డి జగన్నాథరెడ్డి, గుగులోతు గబ్రునాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావ్‌సింగ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్‌బాబు, మద్దిన్ని నర్సింహారావు, మండల కాంగ్రెస్ యువజన కాంగ్రెస్ నాయకులు గుగులోత్ గోపి, మాలోత్ ప్రేమ్‌కుమార్, దొడ్డ వేణు, బోడ రాజేష్, గండు సాగర్, గుండ్ల రమేష్, నల్లమోతు వెంకట నర్సయ్య, చల్ల మల్లయ్య, దేవేండ్ల రామకృష్ణ, అజ్మీర రాందాస్ నాయక్, వినోద్, జక్కంపూడి వెంకటేశ్వర్లు, బానోత్ నరసింహానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పండితాపురంలో శాంతియుతంగా జాతర నిర్వహించాలి...

## ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి

కామేపల్లి, మార్చి 4 ప్రభాతవార్త: కామేపల్లి మండలం పండితాపురంలో ఈ నెల 8 నుండి 4 రోజుల పాటు నిర్వహించనున్న శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలను శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి కోరారు. కామేపల్లి పోలీస్ స్టేషన్‌లో పండితాపురం గ్రామానికి చెందిన రాజకీయ నాయకులు, కమిటీ మెంబర్లు, గ్రామస్తులతో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ... కళ్యాణ వేడుకలు రాజకీయ



పార్టీలకు అతీతంగా కలిసికట్టుగా నిర్వహించాలన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఘర్షణలకు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 2000 సంవత్సరం నుండి 2025 సంవత్సరం వరకు వివిధ కేసుల్లో ఉన్న వ్యక్తులు చిన్న అలజడి సృష్టించిన కేసులు నమోదు చేసి కఠిన చర్యలు



తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సింగరేణి రూరల్ సీఐ బి. తిరుపతిరెడ్డి, కామేపల్లి ఎస్సై బి. సాయికుమార్, పోలీస్ సిబ్బంది, పండితాపురం గ్రామానికి చెందిన రాజకీయ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చదువు ఉంటే బంగారు భవిష్యత్తు....

చుంచుపల్లి, మార్చి 4 - ప్రభాతవార్త: చదువు ఉంటే బంగారు భవిష్యత్తు ఉంటుందని క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలకు ఎదగాలని గురువులను తల్లిదండ్రులను గౌరవించాలని రాంనగర్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సీతతో పాటు ఉపాధ్యాయురాళ్లు పద్మజ వెంకటరమణలు పిలుపునిచ్చారు. చుంచుపల్లి మండల పరిధిలో ఉన్న రాంనగర్ మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మంగళవారం వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు మహిళా టీచర్లను ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో టీచర్లు మాట్లాడుతూ గురువులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా వింటూ పరీక్షల్లో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని పేర్కొన్నారు. చదువుతోపాటు క్రమశిక్షణ ముఖ్యమని తెలిపారు. బాల్యం దశలో ఉన్న విద్యార్థినిలు సెల్ ఫోన్లకు దూరంగా ఉంటూ పుస్తకాలకు దగ్గర కావాలని తెలిపారు. ఖాళీ సమయంలో సమయాన్ని వృథా చేయకుండా చదువుల పైనే దృష్టి పెట్టాలని చెప్పారు. మొదటి దశలోనే పునాది గట్టిగా ఉంటే భవిష్యత్తులో చదువుల్లో సులువుగా రాణించే అవకాశం ఉంటుందని తెలిపారు. తల్లిదండ్రుల సూచనలకు





గౌరవించి వారి అడుగుజాడల్లో నడిచి బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని విద్యార్థినిలకు పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ముందుగా విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను అలరించాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## కొత్త 33 కేవీ గట్టుగూడెం ఫీడర్ ప్రారంభం



కొత్తగూడెం, మార్చి 4 - ప్రభాతవార్త: సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా కొత్తగూడెం ఎస్‌ఈ మహేందర్, డీఈ నందయ్య, ఏడీఈ వెంకటరత్నం, అశ్వారావుపేట సిబ్బంది సమక్షంలో గంగారం 132 కేవీ సబ్ స్టేషన్ నుంచి కొత్త 33కేవీ గట్టుగూడెం పీడర్‌ను విజయవంతంగా ప్రారంభించారు. ఇది ఇప్పటికే 344 యాంప్స్ వరకు లోడ్ పొందుతున్న 33కేవీ మండలపల్లి ఫీడర్ నుంచి లోడ్ విభజన చేయడానికి చేపట్టిన తాజా విభజన చర్య ద్వారా 110 యాంప్స్ కొత్త 33 కేవీ గట్టుగూడెం ఫీడర్‌కు మార్చి ప్రస్తుతం 33 కేవీ మండలపల్లి ఫీడర్ లోడ్ 220 యాంప్స్‌కు తగ్గింది. ఈ కొత్త ఫీడర్ ప్రారంభంతో మండలపల్లి ఫీడర్‌పై భారాన్ని తగ్గించడం ద్వారా మరింత మెరుగైన నాణ్యమైన విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరా అందించడానికి దోహదపడిందని ఎస్‌ఈ మహేందర్ తెలిపారు.

## రవన్న వర్ధంతి సభ పోస్టర్ల ఆవిష్కరణ



తల్లాడ, మార్చి 04, ప్రభాతవార్త ఈ నెల 9వ తేదీన ఖమ్మం రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) వర్ధంతి సభ పోస్టర్లను మంగళవారం మండల కేంద్రమైన తల్లాడలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్‌మియా మాట్లాడుతూ ఈ వర్ధంతి సభలో విప్లవాభిమానులు, ప్రజలు, సానుభూతిపరులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు డి. శ్రీనివాసరావు, హమాలీ సంఘం తల్లాడ బ్రాంచ్ కమిటి సభ్యులు సిహెచ్. రామకృష్ణ, సీహెచ్. రాఘవ, జి. రాఘవ, వెంకటేశ్వర్లు, రామకృష్ణ, నరసారావు, యాకూబ్, గోపి, వెంకటకృష్ణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## భార్యపై అనుమానంతో హత్యాయత్నానికి పాల్పడిన భర్త

పాల్వంచ క్రైం, మార్చి 4 - ప్రభాతవార్త: పాల్వంచ బొల్లోరిగూడెంలో దారుణం జరిగింది. భార్యాభర్తల మధ్య చెలరేగిన వివాదం హత్యాయత్నానికి దారి తీసింది. విచక్షణ కోల్పోయిన భర్త తన భార్యపై కత్తితో దాడికి పాల్పడిన సంఘటన మంగళవారం జరిగింది. పాల్వంచ పట్టణంలోని బొల్లారంగూడెంలో వర్తక సంఘం రోడ్‌లో నివాసముంటున్న రవీందర్ మంగళవారం ఉదయం భార్యపై అనుమానంతో ఘర్షణ పడి కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. విషయం తెలుసుకున్న చుట్టుపక్కల వారు వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఆమెను పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించుగా పరిస్థితి విషమంగా ఉందని మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం తరలించారు. భర్త రవీందర్ ను పాల్వంచ పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు..



# ఇంటర్మీడియట్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి

**-విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలగవద్దు**

**-ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బయ్యా అభిమన్యు**



భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త : ఇంటర్మీడియట్ పరీక్ష రాసే విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా ప్రతిష్టమైన ఏర్పాట్లు చేయాలి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బయ్యా అభిమన్యు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలో ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. ఎండలు విపరీతంగా ఉండడంతో విద్యార్థులు పరీక్ష హాల్లో అసౌకర్యానికి గురవుతారని , అందుకు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా ఫ్యాన్లు ట్యూబ్ లైట్లు , తాగడానికి మంచినీరు ప్రతి గదిలో ఏర్పాటు చేయాలని, నిబంధనల పేరుతో విద్యార్థులను ఇబ్బందుల గురిచేయ వద్దని , అలాగే వారికి మరుగుదొడ్లు కూడా శుభ్రంగా ఉంచే విధంగా చూడాలని విధుల నిర్వహిస్తున్న సిబ్బందికి సైతం అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు వెళ్లే సందర్భంలో అన్ని రకాల ప్రజలు వాహనదారులు కూడా సహాయ సహకారాలు అందించాలని, ఆర్టీసీ బస్సులు సైతం విద్యార్థుల పరీక్షల సమయానికి అనుగుణంగా నడపాలని, ప్రైవేటు యాజమాన్యాలను కూడా విద్యార్థులను పరీక్షలకు దూరం చేసే పద్ధతులకు భిన్నంగా వివరించాలని, హాల్ టికెట్లను అందరికీ అందించాలని , విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలిగిన విద్యార్థులు ఒక్కరిలో ఎవరైనా పరీక్ష రాయడానికి ఇబ్బందులకు వద్ద ఎస్ఎఫ్ఐ తరపున పరీక్షా కేంద్రం వద్దనే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని , విద్యార్థులు ఉన్నత భవిష్యత్తుకు బాటలు వేసుకునే విధంగా ఈ పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని ఎస్ఎఫ్ఐ కోరుకుంటుందని అన్నారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నాగకృష్ణ , జిల్లా ఉపాధ్యక్షులు రవీంద్ర, సాయి, కిరణ్, సుమన్ , చందు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ముత్యాలమ్మ తల్లి పండుగ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తరతరాల నుండి ఆచరిస్తున్న ఆదివాసి సాంప్రదాయ కలిగిన దుమ్ముగూడెం మండలం కమలాపురం గ్రామంలో గల శ్రీముత్యాలమ్మ తల్లి పండుగను మంగళవారం ఆ గ్రామ వాసులు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. జాతరలో పూజారి గొంది సోమయ్య ఊరు పటేల్ గొంది కన్నయ్య, పెద్దలు బండారి భద్రయ్యలు పర్యవేక్షించారు. కమలాపురం గ్రామంలోని ప్రజలకు ఎటువంటి ఆపద రావద్దని ముత్యాలమ్మ తల్లిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వాసం రామకుమార్, కంగాల రాంబాబు, పూణెం సురేష్, తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ కార్మికుల వేతనాలు విడుదల చేయాలి

**-సిఐటియు కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : భద్రాచలం గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలల వేతనాలను వెంటనే విడుదల చేయాలని పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని సిఐటియు భద్రాచలం పట్టణ కన్వీనర్ ఎంబీ నర్సారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం పంచాయతీ కార్యాలయం ఆవరణలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో నర్సారెడ్డి మాట్లాడుతూ .. ఈనెల 1వ తేదీ నుండి ఏడో తేదీ వరకు జరుగుతున్న కరపత్ర క్యాంపియన్ లో భాగంగా పంచాయతీ కార్మికులకు కరపత్రాల పంపిణీ చేస్తున్నామని తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సవరించి నూతన జీవోలు ఉన్నప్పటికీ 12 నుంచి 18 సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు కనీస వేతనాలు ను సవరిస్తూ జీవో విడుదల చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకుల నిర్లక్ష్య కారణంగా కార్మికుల తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటికైనా జీఓ ను సవరించి 26,000 కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీలో పని చేస్తే కార్మిక కుటుంబాలలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని పెన్షన్లు మంజూరు చేయాలని తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని రిటైర్మెంట్ తర్వాత కాంట్రాక్ట్ కార్మికులందరికీ ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని నర్సారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు కార్మికులు శ్రీనివాస్, సాయి, చెన్నకేశవులు, అనసూయ, సుశీల, రజినీకాంత్, గురవమ్మ ,వెంకటమ్మ, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## స్కానింగ్ సెంటర్ల ఆకస్మిక తనిఖీ

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎల్.భాస్కర్ ఆదేశానుసారం మంగళవారం వైద్యశాఖ అధికారులు భద్రాచలంలోని వివిధ స్కానింగ్ సెంటర్లను ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రోగ్రాం అధికారి పీసీ -పీఎన్డీటీ డాక్టర్ ఆర్.పి చైతన్య మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్లలో డ్రెస్ కోడు , రికార్డులను మెయింటైన్ న్ చేయాలని,ఎఫ్ ఫామ్ ఆన్లైన్ చేయాలని సూచించారు. అనంతరం జిల్లా డిప్యూటీ డెమో ఎండి ఫయాజుద్దీన్ మాట్లాడుతూ .. అనుమతి లేని స్కానింగ్ సెంటర్ల మరియు హాస్పిటలను ఎవరైనా నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.



## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం కు సంబంధించిన తానీషా కళ్యాణం మండపం (సిఆర్ఓ ఆఫీస్) పైన పబ్లిక్ డార్మెటరీ నందు బాత్ రూమ్ లో ఒక గుర్తుతెలియని శవం లభ్యమైంది. ఈ మేరకు విషయం తెలుసుకున్న పట్టణ ఎస్సై రామకృష్ణ మృతదేహాన్ని స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్లోని మార్చురీకు తరలించారు. మృతునికి సంబంధించిన వారు స్థానిక పోలీసు స్టేషన్ నందు సంప్రదించాలని కోరారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## తరాలు మారినా మారనిది స్నేహమే

చర్ల, ప్రభాతవార్త : చర్ల మండలంలోని మారుమూల గిరిజన ఉంజుపల్లి గ్రామానికి చెందిన ఇర్ప ముత్తయ్య కు చెందిన పూరిల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా కాలి బూడిదయయింది. దీనికి తోడు రెండు నెలల క్రితం మూలిగే నక్క మీద తాటిపండు పడ్డ చందంగా ఒక యాక్సిడెంట్ లో కాలు విరిగింది. దాంతో అతడు పూర్తిగా మంచానికే పరిమితమయ్యాడు. రెక్కాడితే గాని డొక్కాడని ఆ నిరుపేద యొక్క హీన స్థితిని చూసి చలించిన మిత్రబృందం మేమున్నామంటూ ముందుకు వచ్చారు. బాల్య మిత్రుడికి తక్షణ సాయంగా రూ.25 వేలతో ఇంటి నిర్మాణానికి కావాల్సిన సిమెంటు రేకులు, సిమెంటు స్తంభాలు అందించి స్నేహమంటే ఇదేరా అంటూ 1990-91 పదవ తరగతి మిత్రబృందం ఆపదలో ఉన్న స్నేహితుడికి అండగా నిలిచారు. ఆపదలో ఉన్న మిత్రుడికి అండగా నిలిచిన ఆ మిత్ర బృందానికి గ్రామస్తులు మరియు పలువురు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల వెంకటేశ్వర్లు, పున్నం రామకృష్ణ, ఎడారి సత్యనారాయణ, హర్షవర్ధన్, వందే త్రిమూర్తులు, గుంటుపల్లి రవి, కొంగూరి వెంకటేశ్వర్లు, దొమల రాజేశ్వరి, సమంతకమణి, తడికల రాజు తదితరులు పాల్గొన్నారు.



## పీఆర్టీయూ ఆధ్వర్యంలో సంబురాలు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : ఉమ్మడి వరంగల్, ఖమ్మం నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ గా ఎన్నికైన పిఆర్టియు అభ్యర్థి పింగళి శ్రీపాల్ రెడ్డి విజయాన్ని హర్షిస్తూ మంగళవారం భద్రాచలంలో పిఆర్టియు సంఘ నేతలు కార్యకర్తలు ర్యాలీని నిర్వహించి విజయోత్సవ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ రాష్ట్ర నాయకులు ధనుకొండ శ్రీనివాస్, తన్నీరు శ్రీనివాస్, సీతారామ్,మండలం బాధ్యులు కృష్ణ, రామకృష్ణ, వెంకటేష్, దగ్గుపల్లి శ్రీనివాస్, పటేల్, పాల్గొన్నారు.



## సిపిఎం పార్టీకి ఆకర్షితులై చేరిక

చర్ల, ప్రభాతవార్త : సిపిఎం పార్టీకు ఆకర్షితులై చర్ల మండలంలోని వివిధ పార్టీలకు చెందిన నాలుగు కుటుంబాలు సిపిఎం పార్టీ కార్యాలయంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మచ్చా రామారావు ఆధ్వర్యంలో చేరారు. పాముల సాంబశివరావు, లింగాపురం బత్తుల రమాదేవి, పాత చర్ల బిర లక్ష్మి, కావిల్ల సమ్మక్కలు మాట్లాడుతూ .. భవిష్యత్తులో ప్రజా పోరాటాల్లో అన్ని రకాల ప్రజలు భాగస్వాములై ప్రజా సమస్యలపై పోరాటం చేసి సాధించుకోవాలని కష్టజీవుల కోసం అహర్నిశలు పోరాటం చేసే పార్టీ సిపిఎం పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కారం నరేష్ ,పామరు బాలాజీ, పొడుపు గంటి సమ్మక్క,దొడ్డి నాగవర్మ, ఉడుగుల సారొన్, తదితరులు పాల్గొన్నారు.



## వడ్డెరసంఘం మండల కమిటీ ఏర్పాటు

కొత్తగూడెం టౌన్, మార్చి 4 – ప్రభాతవార్త:



అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ రాష్ట్ర అధ్యక్షులు వేముల లక్ష్మణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్ రావు, జాతీయ మహిళా అధ్యక్షురాలు తిరుమల దేవిల ఆదేశాల అనుసారం ఈ రాష్ట్రంలో ఉన్న వడ్డెర ప్రజలను ఎస్టిలో చేర్పించుటకు ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు రాయల రమణయ్య సమక్షంలో కొత్తగూడెం మండలం అండ్ టౌన్ అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులుగా శివరాత్రి సతీష్‌ను, మండల ప్రధాన కార్యదర్శిగా ఎం.రమేష్, మండల యూత్ అధ్యక్షునిగా ఆర్ సందీప్‌ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు రమణయ్య మాట్లాడుతూ... ఈ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వడ్డెర ప్రజలు తొమ్మిది శాతంగా ఉన్న మనకు స్వాతంత్రం రాకముందు స్వతంత్రం వచ్చిన తర్వాత పాలకులు అనగా తొక్కుబడితే శ్రమజీవులుగా బతికినాము విద్య లేక ఉద్యోగాలు లేక రాజకీయాలు లేక ఆర్థిక వనరులు లేక దుర్భరంగా బతుకుతున్న మన కులస్తులను ఈ రాష్ట్రంలో ఎస్టిలో కలపాలని, అందుకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాలని డిమాండ్ చేయడం జరిగినది 1972 పూర్వం ఎస్టీ లో ఉన్న మనలను తర్వాత బీసీలు కలిపి తీరని అన్యాయం చేశారు. బ్రిటిష్ కాలంలో ఎరకలే యానాది లంబాడి వడ్డెర కులస్తులు డిఎన్టిలో కొనసాగపడినాము వారిని మాత్రం ఎస్టిలో చేర్పించి బీసీఏ గా మనల్ని ఉంచారు ఎస్టిలో చేరిన ఆ కులాలు ఇప్పుడు బాగా అభివృద్ధి చెంది వడ్డెర కులస్తులు మాత్రానికి వలస జాతికులుగా శ్రమజీవులుగా బతుకుతున్నాము కాబట్టి ఈ ప్రభుత్వాలు మనల్ని గుర్తించి మనకు కూడా ఎస్టీ జాబితాలో చేర్పించాలని అందుకు వడ్డెర ప్రజలందరూ ఐక్యమై ఏకమై ఉద్యమించాలని కోరారు.

## చదువు, జీవితం లో సర్వోన్నత స్థానానికి చేరుస్తుంది

కొత్తగూడెం టౌన్, మార్చి 4 – ప్రభాతవార్త:



కొత్త గూడెం చిన్న బజార్ లక్ష్మీదుర్గా టెక్స్టైల్ అధినేత బోగ ప్రసాద్ ఆధ్వర్యంలో మెదర బస్తీ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులు పంపిణీ చేశారు. అలాగే జమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో రామవరం జెడ్.పి యస్ ప్రభుత్వ పాఠశాలలో, నేతాజీ ప్రభుత్వ పాఠశాలలో. పరీక్ష అట్టల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ... మనం రేపు ఎలా జీవించాలో మన చదువు నిర్ణయిస్తుంది అని కష్టపడి ఇష్టం తో చదవాలని కోరారు. ఈ ఇరవై రోజులు మీ కష్టం మిగతా నలభై యాభై సంవత్సరాల బంగారు భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తుంది కనుక సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు. దాత ప్రసాద్ మాట్లాడుతూ బాగా చదువుకుని మన ఊరికి మంచి పేరు తెవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి. వి . యల్ కుమార్, టీచర్లు శ్రీనివాస్ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## తైక్వాండో ఓపెన్ స్టేట్ లెవల్ ఇంటర్ స్కూల్స్ ఛాంపియన్షిప్‌లో గూడెం విద్యార్థులు ప్రతిభ

కొత్తగూడెం టౌన్, మార్చి 4 – ప్రభాతవార్త:



ఈ నెల 1,2 తేదీల్లో హైదరాబాద్ యూసఫ్ గూడా కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియం నందు జరిగిన 13వ వరల్డ్ తైక్వాండో ఓపెన్ స్టేట్ లెవల్ ఇంటర్ స్కూల్స్ ఛాంపియన్‌షిప్ లో భద్రాద్రి కొత్తగూడెం కి చెందిన విద్యార్థులు విజేతలుగా నిలిచారు. సబ్ జూనియర్ విభాగంలో దూలం భవనిత్, ఎన్ నిహాస్విక, టీ గాయత్రి, పి జయ ప్రశాంత్ పాల్, కే జానకి రామ్, కే ధృవకృష్ణ, జూనియర్ విభాగంలో టీడీ ఈశ్వర్, ఎస్.కె మినహాస్ ముజామిల్, టి శుభశ్రీ, బి వర్షిత్ నందన్, ఎస్ కే సోహెల్, డి సాయి నిహాల్, ఎస్కె అబ్దుల్ వహీద్, పి జయ ప్రకాష్ పాల్, సిహెచ్ రేణు, హాసిని, సిహెచ్ పూర్వ శ్రీ గణేష్, వి జీవశ్రీ వి శ్రీ హర్ష, వరణ్ పథకాలు సాధించారు. ఈ సందర్భంగా తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ సెక్రటరీ ఏ ప్రవీణ్ కుమార్ గారు భద్రాద్రి కొత్తగూడెం పిల్లలు మంచి నైపుణ్యం కనబరుచారని ముందు ముందు జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో కూడా రాణించాలని భద్రాద్రి కొత్తగూడెం టైక్వాండో అసోసియేషన్ ప్రెసిడెంట్ యండి మక్బుల్ హుస్సేన్ వైస్ ప్రెసిడెంట్ యండి సెమీయుద్దీన్ సెక్రెటరీ లకినేపల్లి రమేష్ కుమార్ కోచ్ ఎస్ కే యాకుబ్ పాషా గారితో చెబుతూ అభినందించారు. విజేతలతో కోచ్ ఎల్ రమేష్ కుమార్ ఆర్గనైజర్ సెక్రెటరీ రవి కిరణ్‌లు ఉన్నారు.

## సుష్మారాణిని సన్మానించిన ఏరియా జీఎం

రుద్రంపూర్, మార్చి 4 – ప్రభాతవార్త:



కోల్ ఇండియా లిమిటెడ్ ఇంటర్ కంపెనీ అథ్లెటిక్స్ టోర్నమెంట్ కార్పొరేట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ అథ్లెటిక్స్ టోర్నమెంట్ నందు కొత్తగూడెం ఏరియా నుండి పోటీలకు హాజరై అత్యుత్తమ ప్రతిభ కనపర్చిన ఇర్పా సుష్మారాణి ని ఈరోజు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు గారు వారి జీఎం చాంబర్ నందు శాలువాతో సన్మానించడం జరిగింది.. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జీఎం గారు మాట్లాడుతూ ఇర్పా సుష్మారాణి కంపెనీ లెవెల్ టోర్నమెంట్ కు కొత్తగూడెం ఏరియా నుండి పాల్గొని లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్, రిలే పరుగు పందెం లలో మూడు సిల్వర్ బహుమతులను గెలుపొందారని అలాగే 100 మీటర్ల పరుగు పందెం నందు కాంస్య పథకం గెలుపొందడం జరిగిందన్నారు. కంపెనీ లెవెల్ క్రీడా పోటీలలో మన సింగరేణి క్రీడా ఉద్యోగులు పాల్గొని కంపెనీ పేరు తెచ్చేలా ఆడి గెలిచి వచ్చిన ప్రతి ఒక్కరికి, మరి ముఖ్యంగా కొత్తగూడెం ఏరియాలో నుండి ఇర్పా సుష్మారాణి పాల్గొని పథకాలు సంపాదించినందుకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు మరియు ఇతర క్రీడా ఉద్యోగులను అభినందనలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తితో కంపెనీ లెవెల్ జరుగు క్రీడలలో పాల్గొని కోల్ ఇండియా స్థాయిలో సింగరేణి కంపెనీ ఖ్యాతిని పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జీఎంతో పాటు ఎస్ ఓ టు జి ఎం జీవీ కోటిరెడ్డి, డీజిఎం (పర్సనల్) బి. శివకేశవరావు, ఏరియా ఎస్టేట్స్ ఆఫీసర్ బి తేర్య, ఎస్టేట్స్ ఆఫీసర్ ఎం.శ్రీనివాస్, కొత్తగూడెం ఏరియా స్పోర్ట్స్ మెంబర్ సిహెచ్ సాగర్ ఇతర సభ్యులు పాల్గొనడం జరిగింది.

## మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు

కొత్తగూడెం, మార్చి 4 – ప్రభాతవార్త:



సింగరేణి ప్రధాన కార్యాలయము నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం 2025 సందర్భముగా కార్పొరేట్ ఏరియా పరిధిలోని అన్ని డిపార్ట్మెంట్ల నందు పనిచేసే మహిళా అధికారులకు, ఉద్యోగులకు, అప్రెంటిస్ ఉద్యోగులకు, మహిళా కాంట్రాక్ట్ కార్మికులకు మంగళవారం ఆటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జీఎం(పర్సనల్) వెల్ఫేర్, ఐఆర్ అండ్ పిఎం, ఉమెన్స్ సెల్ కన్వీనర్ కవితా నాయుడు ముఖ్య అతిథి గా హాజరై ఈ ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, ఈ ఆటల పోటీలలో అత్యధిక సంఖ్యలో మహిళా ఉద్యోగులు, కాంట్రాక్ట్ మహిళా ఉద్యోగులు పాల్గొనడం చాలా సంతోషం అని అన్నారు. సింగరేణి సంస్థ ప్రతి సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహిస్తూ మహిళలను ప్రోత్సహిస్తుందని అన్నారు. దీనిలో భాగంగా కార్పొరేట్ ఏరియా పరిధిలోని మహిళా అధికారులకు, ఉద్యోగులకు మరియు మహిళా కాంట్రాక్ట్ కార్మికులకు, అప్రెంటిస్ ఉద్యోగులకు బాంబ్ ఇన్ సిటీ , పాసింగ్ బాల్ మరియు మ్యూజికల్ చైర్ వంటి పోటీలు నిర్వహించారు. ఈ ఆటల పోటీలలో గెలుపొందిన మహిళా ఉద్యోగులకు మార్చి 8 వ తేదీన సాయంత్రం 3.00 గంటల నుండి సింగరేణి ప్రధాన కార్యాలయ హెచ్ఆర్డి కాన్ఫరెన్స్ హాల్ నందు జరిగే మహిళ దినోత్సవ వేడుకలలో బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమములో ఉమెన్స్ డే ఆర్గనైజర్స్ పి.కిరణ్మయి, బి. సుమలత, డి.శారద, కే.రమ, ఏ.విజయ కుమారి, జిబి. అరుణకుమారి, కే.శైలజ, ఎన్.గౌతమి, బి.మోనిక, ఏ.అరుణకుమారి , అక్బర్ జన్నత్ నిషా మరియు కార్పొరేట్ ఏరియా మహిళా అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.






**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## రూ.5.20 కోట్ల గంజాయి కాల్చివేత..

**- 1040 కేజీల గంజాయిని దహనం...**

కొత్తగూడెం క్రైం, మార్చి 4 – ప్రభాతవార్త:



ఉమ్మడి ఖమ్మం జి ల్లాలోని ఐదు పోలీస్ స్టేషన్లలో 30 కేసుల్లో పట్టుకున్న 1040 కేజీల గంజాయిని మంగళవారం కాల్చివేశారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలం గోపాలరావుపేట గ్రామంలో ప్రభుత్వ అమోదాం పొందిన ఏడబ్ల్యుఎన్ కన్సల్టింగ్ లిమిటెడ్‌లో గంజాయిని దహనం చేశారు. ఖమ్మం డిప్యూటీ కమిషనర్ జనార్ధన్‌రెడ్డి ఆదేశాలతో అశ్వరావుపేట, పాల్వంచ, కొత్తగూడెం, మణుగూరు, యెల్లెందు, భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలోని రూ.5.20 కోట్ల విలువ చేసే గంజాయిని దహనం చేశారు.

## వీకే ఓసి ప్రైవేటీకరణ అడ్డుకుంటాం...

**- ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్**

రుద్రంపూర్, మార్చి 4 – ప్రభాతవార్త:

ఈరోజు కొత్తగూడెం ఏరియా వీ కే వర్క్ షాప్ లో కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ కార్యదర్శి కామ్రేడ్ వట్టికొండ మల్లికార్జున్‌రావు ఆధ్వర్యంలో వీ కే వర్క్ షాప్ పిట్ కార్యదర్శి కామ్రేడ్ మధు కృష్ణ అధ్యక్షత వహించగా వీ కే ఓ సి ప్రైవేటీకరణ అడ్డుకొనుటకు చేస్తున్న ఆందోళనలో భాగంగా మంగళవారం గేట్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కొరిమి రాజ్ కుమార్, సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కామ్రేడ్ వీరాస్వామి హాజరయ్యారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ మాట్లాడుతూ... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాల వల్ల సింగరేణి కి నూతన బొగ్గుబావులు లేక సింగరేణి పరిస్థితి నానాటికీ దిగజారిపోతుందని ఇలాంటి పరిస్థితిలో చేతికి వచ్చిన గనులలో సింగరేణి సంస్థ నే బొగ్గు తీసి అమ్మకం చేయాల్సింది పోయి ప్రైవేటు వాళ్ళతో బొగ్గుతీసే ప్రయత్నాలు చేస్తున్నారు దీనిని తమ ఏఐటీయూసీ సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఆందోళన లకు పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం కలిసి వీ కే ఓ సి నీ ప్రైవేటీకరణ చేసే ప్రయత్నాలు తక్షణమే విరమించుకోవాలని లేని పక్షంలో పోరాటం ఉధృతం చేస్తామని చెప్పారు. ఒకవైపు సింగరేణికి 30వేల కోట్ల పైగా బకాయిలు రావాల్సి ఉన్నా అటు రాష్ట్ర ప్రభుత్వం ఇటు సింగరేణి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ సంస్థను ఆర్థికంగా దెబ్బకొడుతున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సహాయ కార్యదర్శి గట్టయ్య, వైస్ ప్రెసిడెంట్ కథర్ల రాములు, ట్రేడ్స్ మెన్ ఏరియా గౌరవ అధ్యక్షులు సాంబమూర్తి,ఏరియా స్టోర్ పిట్ కార్యదర్శి శ్రీనివాస్, సివిల్ అప్పారావు, వీ కే వర్క్ షాప్ పిట్ కమిటీ సభ్యులు గౌరీవరప్రసాద్, ఆది రాజేందర్, గుమ్మడి మురళీ, కరుణాకర్,రాజ్ కుమార్, ఫోర్మెన్ మెంగని రోషన్, రామ్మోహన్ ,కార్మికులు సత్యనారాయణ, యకుబుద్దీన్, ఏ వీ రావు,నరేందర్ అన్ని సెక్షన్ ల కార్మికులు సూపర్వైజర్ లు పాల్గొన్నారు. అనంతరం వీ కే ఓ సి లో సింగరేణి సంస్థనే బొగ్గు తీయాలని డిమాండ్ చేస్తూ కార్మికులతో కలిసి వర్క్ షాప్ ఇన్చార్జి హెచ్ ఓ డి శంకర్ ఇంజినీర్ ఉపేందర్ లకు మెమోరాండం అందజేశారు.



# సింగరేణి భూములకు రక్షణ కరువు...

**- అన్యాక్రాంతమవుతున్న సింగరేణి భూములు...**

**- కొందరి ఆధీనంలో 200 ఎకరాల సింగరేణి భూమి.?**

**- పట్టించుకోని సింగరేణి సంస్థ**

కొత్తగూడెం, మార్చి 4 – ప్రభాతవార్త:

సింగరేణి సంస్థకు సంబందించి ఎంతో విలువైన భూములకు రక్షణ కరువైంది... అధికారులకు అసలు ఆ భూములు తమ సంస్థవే అని తెలుసో తెలియవో కానీ.. ఆ వైపు కన్నెత్తి కూడా చూడటం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.. సింగరేణి భూములు అన్యాక్రాంతమవుతున్నా కానీ అధికారులు పట్టించుకోవడం లేదు... ఇదే అదునుగా భావించిన కొందరు ఆ భూములను దర్జాగా తమ వని చెప్పుకొని 1/70 యాక్టులో ఉన్నా కానీ క్రయవిక్రయాలు చేసేస్తున్నారు.. అసలు సింగరేణిలో ఎక్కడైనా కార్మికులు క్వార్టర్లు సరిపోవడం లేదని అదనపు గదులు నిర్మించుకున్నా, షెడ్లు, కార్‌లు, బైక్‌ల కోసం రేకులు వేసుకున్నా, కాంపౌండ్ వాల్ కట్టుకున్నా ఊరుకోకుండా వచ్చి కూల్చివేసి, అడ్డుకునే అధికారులకు ఇన్ని ఎకరాల భూములు ఎందుకు కనిపించడం లేదంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు.

అతిపెద్ద సంస్థ అయిన సింగరేణి సంస్థ తమ భూములు కాపాడుకోవడంలో విఫలమవుతున్నాయని విమర్శలు వస్తున్నాయి. ఎన్నో ఏళ్లుగా సింగరేణి సంస్థ లో ఉన్న భూములు కాలక్రమంగా అన్యాక్రాంతం అవుతూ వస్తున్నాయి. సింగరేణి సంస్థ అధికారులు పర్యవేక్షణ లోపంతో భూములకు రక్షణ కరువైంది తెలుస్తుంది... సింగరేణి సంస్థకు 12,500 ఎకరాల భూములు కలిగి ఉంది. ఇందులో లక్ష్మీదేవిపల్లి మండలం లోని హేమచంద్రపురము, చాతకొండ రెవెన్యూ పరిధిలో సింగరేణి భూములు ఉన్నాయి . ఐతే చాతకొండ రెవెన్యూ పరిధిలో ఉన్న సుమారు 200 ఎకరాల సింగరేణి భూములు ఏళ్ల తరబడి కొందరి ఆధీనంలో ఉన్నట్టుగా తెలుస్తుంది. అటువైపుగా సింగరేణి సంస్థ అధికారులు పర్యవేక్షించకపోవడంతో .. ఈ భూముల్లో క్రయవిక్రయాలు చక చక జరిగిపోతున్నాయి. 1/70 యాక్టో క్రయవిక్రయాలు చేస్తున్నారు. భూములకు రెక్కలు రావడంతో కొందరు ఆలస్యం అనేది చేయకుండానే భూములను విక్రయించేస్తున్నారు. చట్టపరంగా ఇక్కడ భూములకు క్రయవిక్రయాలు చేసేందుకు వీలు లేకపోయినా. చట్టాలను లెక్కచేయకుండా తమ ఆధీనంలో ఉన్న సింగరేణి భూములను సైలెంట్ క్రేయ విక్రయాలు



చేసుకుంటున్నారు. ఇక్కడ భూములు.. ధరలకు రెక్కలు రావడంతో క్రయవిక్రయాలు చట్టపరంగా జరగకూడదు. అయినా కొందరు సింగరేణి భూములను అమ్ముకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఈ భూముల్లో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని పలువురు కోరుకుంటున్నారు. చాతకొండ రెవెన్యూ పరిధిలో ఉన్న సింగరేణి భూములు ఏళ్ల తరబడి కొందరి ఆధీనంలో ఉన్న సుమారు 200 ఎకరాల సింగరేణి భూములను సంస్థ ఆధీనంలో తీసుకొని సోలార్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని స్థానికులు, సింగరేణి సంఘ నాయకులు.. కార్మికులు సింగరేణి సంస్థను కోరుతున్నారు. ఇటీవల సింగరేణి సంస్థ సోలార్ ప్లాంట్ పై ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో ఈ భూముల్లో కూడా సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడం వలన ఎంతోమంది నిరుద్యోగులు ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఇక్కడ ఉద్యోగ అవకాశాలు స్థానికులకు కలిగే అవకాశం ఉంది.

**- పూర్తి విచారణ చేసి స్వాధీనం చేసుకుంటాం :**

**ఏరియా జీఎం శాలెంరాజు**



చాతకొండ రెవెన్యూ పరిధిలో ఉన్న సింగరేణి భూముల్లో సర్వే నిర్వహిస్తాం. వాటిని ఆధీనంలో తీసుకుంటాం. చాతకొండ రెవెన్యూ పరిధిలో ఉన్న సింగరేణి భూముల్లో సర్వే నిర్వహించి.. సింగరేణి భూములను అన్యాక్రాంతం కాకుండా చూసే బాధ్యత మాపై ఉందని... రెవెన్యూ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి రికార్డులన్నీ పరిశీలించి... సింగరేణి భూములను తిరిగి ఆధీనంలో తీసుకుంటామని. సింగరేణి జిఎం సోలెం రాజు తెలిపారు..




# గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

**- నిందితుడి నుంచి 500 గ్రాములు గంజాయి స్వాధీనం**

చంద్రుగొండ ప్రభాతవార్త :



గంజాయి తరలిస్తున్న వ్యక్తిని అదుపులో తీసుకుని కేసు నమోదు చేసినట్లుగా చంద్రుగొండ ఎస్సై శివరామకృష్ణ తెలిపారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఐ శివరామకృష్ణ వివరాలు వెల్లడించారు. జిల్లా ఎస్పీ కొత్తగూడెం డిఎస్పి జూలూరుపాడు సిఐ ఆదేశాల మేరకు చంద్రుగొండ వాహన తనిఖీలు నిర్వహించడం జరిగింది. అదే సమయంలో నమ్మదగిన సమాచారం మేరకు ఓ వ్యక్తి గంజాయి రవాణా చేస్తున్నట్లు సమాచారం అందడంతో వెంటనే క్లూస్ టీం, పోలీస్ సిబ్బంది, విస్తృతంగా వాహన తనిఖీ నిర్వహిస్తుండగా ఓ పల్సర్ వాహనంపై చంద్రుగొండ గ్రామానికి చెందిన వెంకటేష్ అనే వ్యక్తి అనుమానస్పదంగా రావడంతో అతని విచారించగా అతని వద్ద 500 గ్రాముల గంజాయిని గుర్తించడం జరిగిందన్నారు. వెంటనే అతడిని అదుపులో తీసుకొని, అతని వద్ద నుంచి 500 గ్రాముల గంజాయి, సెల్ ఫోన్, పల్సర్ వాహనం, స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం నిషేధించిన గంజాయిని రవాణా చేసిన, విక్రయించిన అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే మీ ప్రాంతాల్లో ఎవరైనా సంఘవిద్రోహక చర్యలకు పాల్పడితే వెంటనే పోలీసువారికి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ కుమార్ కు పితృవియోగం

కొత్తగూడెం టౌన్, మార్చి 4 – ప్రభాతవార్త:



కొత్తగూడెం సీనియర్ జర్నలిస్టు కండే కుమార్ తండ్రి కండె నరసయ్య (70) మృతి చెందారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న నరసయ్య మంగళవారం ఉదయం మృతి చెందారు. విషయం తెలుసుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిసిఎం నేతలు మున్సిపల్ పరిధిలోని ఏ పవర్ హౌస్ బస్తీ లో గల వారి ఇంటికి వెళ్లారు. నరసయ్య భౌతికకాయానికి సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, సీపీఎం ప్రతినిధి బృందం పూలమాల వేసి నివాళులు అర్పించారు. సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కుమార్ కుటుంబ సభ్యులను ఓదార్చారు, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ జె. రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు నందిపాటి రమేష్, సీఐటీయూ నాయకులు కత్తి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన విశ్వామిత్ర చౌహాన్

కొత్తగూడెం టౌన్, మార్చి 4 – ప్రభాతవార్త:



వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్ తో పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా తన వంతు బాధ్యతగా కృషి చేస్తూ ప్రతిరోజు మొక్కలు నాటుతున్న చిరంజీవి మూడు విశ్వామిత్ర చౌహాన్ ఈరోజు దాదాపు వివిధ రకాల 35 మామిడి ఎర్రచందనం జీడిమామిడి మొక్కలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రాంగణంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజ్ కుమార్, విద్యార్థులతో కలిసి నాటారు.

# సమాజంలో గౌరవ ప్రధంగా జీవించాలి: జడ్జి భానుమతి

కొత్తగూడెం లీగల్, మార్చి 4 – ప్రభాతవార్త:



సమాజంలో ట్రాన్స్ జెండర్స్, సెక్స్ వర్కర్స్ గౌరవప్రదంగా జీవించాలని వారి హక్కులు, సంరక్షణ కోసం ప్రభుత్వాలు ప్రత్యేక పథకాలు అమలు చేస్తున్నాయని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి అన్నారు. మహిళల రక్షణకు అనేక చట్టాలు ఉన్నాయని వివిధ పరిస్థితిల కారణంగ సెక్స్ వర్కర్ గ మారిన మహిళలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగ ఉండాలని తెలిపారు,వారి పట్ల ఎవరు వీక్ష చూపరాదని అన్నారు. ఈ సందర్భంగ ట్రాన్స్ జెండర్, సెక్స్ వర్కర్స్ కు ఉన్న సమస్యలను న్యాయమూర్తి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమం తదనంతరం తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు కొత్తగూడెం ఉన్న ట్రాంజెండర్స్ ,సెక్స్ వర్కర్స్ కు ఉచిత బ్బియ్యి ను మంగళవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి సమక్షంలో పంపిణీ చేశారు. పంపిణీ అనంతరం న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతినెల ట్రాన్స్ జెండర్, సెక్స్ వర్కర్స్ కు ఉచిత బియ్యాన్ని సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతినెల పంపిణీ సజావుగా జరిగేలా చూడాలని సెక్యూర్ ఎన్జీవో ప్రాజెక్ట్ మేనేజర్ రాజేంద్రప్రసాద్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, సీనియర్ న్యాయవాది మెండు రాజమల్లు, సెక్యూరిఎన్జీవో రాజేంద్రప్రసాద్, పాల్గొన్నారు.

# కులగణన రెమ్యూనరేషన్ చెల్లించాలి

ఆళ్లపల్లి మార్చి 4 ప్రభాతవార్త :



మండల కేంద్రంలో కులగణన సర్వే నిర్వహించిన ఎన్యుమ రేటర్లకు సూపర్వైజర్లకు రెమ్యూనరేషన్ నేటి వరకు అందలేదని టిప్ టీఎప్ జిల్లా ఉపాధ్యక్షులు. జోగా రాంబాబు అన్నారు .ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ కులగణన సర్వే జరిగి రెండు నెలలు కావస్తున్న ఎన్యూమరేటర్లకు సూపర్వైజర్లకు రెమ్యూనరేషన్ అందలేదని నిధులు విడుదలైనప్పటికీ వివిధ జిల్లాలలో నిధులు మంజూరు చేసినప్పటికీ ఇప్పటివరకు రెమ్యూన రెషన్ వారికి అందకపోవడంతో మానసికంగా ఇబ్బంది పడుతున్నారని తక్షణమే అధికారులు స్పందించి రెమ్యూనరేషన్ చెల్లింపులు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# విద్యతో జ్ఞాన సముపార్జన చేయాలి: జడ్జి భానుమతి

కొత్తగూడెం లీగల్, మార్చి 4 – ప్రభాతవార్త:

విద్యతో జ్ఞాన సముపార్జన చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి మంగళవారం సింగరేణి ఉమెన్స్ జూనియర్ హాస్టల్ రామవరంలో జరిగిన న్యాయ అవగాహన కార్యక్రమంలో పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఇంటర్ పరీక్షలు జరగబోతున్న తరుణంలో విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, సీనియర్ న్యాయవాది మెండు రాజమల్లు, కృష్ణవేణి పాల్గొన్నారు.



# నేటి నుండి ఇంటర్ పరీక్షలు ..

**- నాలుగు కేంద్రాల్లో పరీక్ష రాయనున్న 2020 మంది విద్యార్థులు**

**- 5 నిమిషాలు ఆలస్యమైనా అనుమతి**

మధిర మార్చి 4 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం నుండి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. మధిర మండల కేంద్రంలో నాలుగు సెంటర్లలో 20 20 మంది ప్రథమ ద్వితీయ సంవత్సర విద్యార్థులు ఈ పరీక్షలు రాయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్ విద్య శాఖ ఏడాది విద్యార్థులకు ఐదు నిమిషాల ఆలస్యం కి పరీక్ష కేంద్రానికి హాజరైన అనుమతించేందుకు వెసులుబాటు కల్పించింది. మధిరలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, మైనారిటీ గురుకుల జూనియర్ కళాశాల శ్రీనిధి జూనియర్ కళాశాల సుశీల జూనియర్ కళాశాలలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని పరీక్షల ముఖ్య పర్యవేక్షణ అధికారి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బట్టేపాటి జైదాస్ తెలిపారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12



గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు అరగంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, ఏదైనా కారణం చేత ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన పరీక్షకు అనుమతించడం జరుగుతుందని జై దాస్ తెలిపారు. ప్రతిపక్ష కేంద్రం పరిసరాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు తాగునీరు సౌకర్యం, విద్యుత్ సౌకర్యం, వైద్య సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. మొదటి సంవత్సరానికి చెందిన 1,048 రెండవ సంవత్సరానికి చెందిన 972 మంది విద్యార్థులు మొత్తం 20 20 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు పర్యవేక్షణ ఉంటుందని ప్రతి కేంద్రం హైదరాబాదులోని ఇంటర్ బోర్డులో ఉన్న కమాండ్ కంట్రోల్ కు అనుసంధానం చేయబడి ఉంటుందని ఎటువంటి మాస్ కాపీయింగ్ కు అవకాశం లేదని ఆయన తెలిపారు.




# బోనకల్ పి హెచ్ సి ని 50 పడకల ఆసుపత్రి గా ప్రకటించాలి: సిపిఐ

బోనకల్. ప్రభాతవార్త :



స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 50 పడకల ఆసుపత్రి గా ప్రకటించాలని సిపిఐ మండల కార్యదర్శి ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఐ మండల కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆనందరావు మాట్లాడుతూ...మధిర నియోజకవర్గం లోని ముదిగొండ, ఎర్రుపాలెం మండల కేంద్రాల్లో 50 పడకల ఆసుపత్రులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసిందని అన్నారు. ఒక్కో ఆసుపత్రి నిర్మాణానికి 22 కోట్ల రూపాయల ఖర్చు చేయనున్నట్లు తెలుస్తోందని అన్నారు. ముదిగొండ నుంచి ఖమ్మం కు కేవలం 10 కిలోమీటర్లు మాత్రమే ఉందని, పైగా ఖమ్మం ప్రధాన ఆసుపత్రి కూడా సమీప దూరంలో ఉందని తెలిపారు. ఎర్రుపాలెం నుంచి మధిరకు కేవలం 18 కిలోమీటర్లు ఉందని, పైగా మధిరలో 100 పడకల ఆసుపత్రి తో పాటు పలు రకాల ప్రైవేటు ఆసుపత్రులు అందుబాటులో ఉన్నాయన్నారు. బోనకల్ నుంచి ఖమ్మం కు 30 కిలోమీటర్ల పైగా ఉందని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకే వైద్యసేవనందిస్తుందన్నారు. పైగా మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ, సాంఘిక సంక్షేమ, మహాత్మ జ్యోతిరావు పూలే తదితర గురుకులాల వందలాది విద్యార్థిని, విద్యార్థులు, రైల్వే రిటైర్డ్ ఉద్యోగులు, శాంతి నిలయం మానసిక వికలాంగులు, దివ్య దయాల్ వృద్ధులు తదితర వర్గాల వారు మండల కేంద్రంలోనే ఉంటున్నారని అన్నారు. రాత్రిళ్ళు అనారోగ్యం గురి అయ్యేటువంటి వారికి మండల కేంద్రంలో ప్రైవేటు ఆసుపత్రి వైద్య సేవలు అందించేవారు కూడా లేకపోవడం, టీజీ ఎంసీ దాడులతో గ్రామీణ వైద్యులు కనీస ప్రథమ చికిత్సలు అందించక పోవడంతో మండల ప్రజలు మరింత భయాందోళ గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతోపాటు గురుకులాల్లో విద్య అభ్యసించేటువంటి విద్యార్థిని, విద్యార్థులు రాత్రిళ్ళు చిన్నచిన్న అనారోగ్య సమస్యలకు వైద్యం చేయించేందుకు ఉపాధ్యాయులు, సిబ్బంది నానా తంటాలు పడుతూ మానసికంగా ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా వామపక్ష పార్టీల నాయకులు 50 పడకల ఆసుపత్రి కోసం పోరాటం చేస్తున్నారని గుర్తు చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 50 పడకల ఆసుపత్రిగా మార్చేందుకు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు జక్కుల రామారావు ఆకెన పవన్ తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ జలాలతో చెరువులు నింపి పంటలను కాపాడాలి

**- మిర్చికి రూ.25 వేల గిట్టుబాటు ధర అందించాలి**

**- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు.పోతినేని సుదర్శన్**

మధిర మార్చి 4 ప్రభాతవార్త :



చివరి భూముల వరకు నీరందేలా సాగర్ జలాలను విడుదల చేసి ఎండిపోతున్న పంటలను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మధిరలోని పార్టీ కార్యాలయం బోడపూడి భవన్ లో నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ పంట పొలాలు నీళ్లందక ఎండిపోతున్నాయని చివరి భూముల వరకు సాగర్ జలాలు అందించాలని. సాగరకు జలాలతో చెరువులన్నీ నింపాలని. రైతాంగాన్ని ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో ధాన్యం మొక్కజొన్న మిర్చి పండ్ల తోటల రైతులు సాగర్ జలాల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. మిర్చికి గిట్టుబాటు ధరను క్వింటాలకు రూ. 25000ల చొప్పున అందించాలని మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలని, మిర్చిని ఆహార పంటల జాబితాలో చేర్చాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలనువిజ్ఞప్తి చేయడం జరిగింది. పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేయాలని రైతులందరికీ రుణమాఫీ చేయాలని, అర్హులైన పేదలందరికీ ఇళ్ల ఇవ్వాలని, కొత్త పెన్షన్లు విడుదల చేయాలని పెన్షన్లను రూ.4వేల లకు పెంచాలని వికలాంగులకు రూ. 6వేలు ఇవ్వాలని, డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యల పైన ప్రభుత్వం ఇచ్చిన హామీల పైన పెద్ద ఎత్తున ఆందోళనలో నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఈ సమావేశంలో పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దివ్వెల వీరయ్య బండి పద్మ శీలం నరసింహారావు దొండపాటి నాగేశ్వరరావు మందా సైదులు బట్టు పురుషోత్తం కిలారు సురేషు రచబంటి రాము పడికంటి మురళి మద్దాల ప్రభాకర్ మరియు పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పీఆర్‌టీయూ శ్రేణుల విజయోత్సవ సంబరాలు

మధిర మార్చి 4 ప్రభాతవార్త :

నల్లగొండ వరంగల్ ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పి ఆర్ టి యు అభ్యర్థి పింగళి శ్రీపాల్ రెడ్డి విజయం సాధించడం పట్ల ఆ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. మధిర మండలశాఖ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ బైక్ ర్యాలీ ని వైయస్సార్ సర్కిల్ నుండి ప్రధాన రహదారి,వీధుల మీదుగా తెలంగాణ తల్లి విగ్రహము రోడ్ నుండి శిలిగిగే ఆఫీస్ వరకు నిర్వహించారు. పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్.రంగారావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్.బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ పింగళి గెలుపు ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి,ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి మలుపు అని పేర్కొన్నారు. విజయం మరింత ఉత్సాహాన్ని ఇచ్చిందని ఈ విజయం తో మరింతగా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం పై దృష్టి పెట్టి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. మండల అధ్యక్ష,ప్రధానకార్యదర్సులు చిలుకూరి.సత్యనారాయణ రెడ్డి,పోలె.సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు మదార్,కృష్ణా రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రవి కుమార్ కొమ్ము.శ్రీనివాసరావు,ఎర్రుపాలెం మండల అధ్యక్షులు మదన్ మోహన్ రెడ్డి నాయకులు కొలగాని. ప్రసాదరావు,బూసకోటేశ్వరరావు,పురం.సంగారావు,పిల్లి.నరసింహారావు,అపారావు,జమీర్,మల్లెల శ్రీనివాస్ , జ్యోతి,అనసూయ,బాబురాజా,తెల్లమేకల.శ్రీనివాసరావు,నాగేశ్వరరావు,మ.రి.



# ఘనంగా గణపతిపూజ

ఎర్రుపాలెం, మార్చి 4, ప్రభాతవార్త:



తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్మించిన వకుళామాత స్టేడియం ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంగళవారం తెల్లవారుజామున మంగళవాయిద్యాల నడుమ మామిడితోరణాలంకరణతో యాగశాల ప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. గణపతిపూజ, పుణ్యాహావచనం, రక్షాబంధనం, రుత్విగరణం, పంచగవ్యప్రాసన, భూశుద్ధి, స్థల శుద్ధి అఖండ దీపస్థాపన తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలను రుత్వికులు వకుళామాత స్టేడియం నిర్మాణదాత తుళ్లూరు కోటేశ్వరరావు, నిర్మలకుమారి దంపతులు నిర్వహించారు.

# ఎల్ఆర్ఎస్, ఎన్ఎస్పి నీటిపారుదలపై రివ్యూ మీటింగ్ నిర్వహించిన అడిషనల్ కలెక్టర్

బోనకల్. ప్రభాతవార్త:

మండల తాసిల్దార్ కార్యాలయంలో మంగళవారం మండల అధికారులు అడిషనల్ కలెక్టర్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు మండలంలో ఉన్నటువంటి ఎల్ఆర్ఎస్ అప్లికేషన్స్ పరిష్కారం కోసం నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి చివరి ఆయకట్టు భూములకు నీళ్లు సరఫరా గురించి నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ పొన్నం చందర్, ఎంపీడీవో రావూరి రమాదేవి, మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్, ఎన్ఎస్పి ఏఈ, ఆర్ ఐ గుగ్గులోతు లక్ష్మణ్ నాయక్, ఎంపీ ఓ వి వి ఎస్ శాస్త్రి మొదలగు వారు పాల్గొన్నారు.



# పోదెం వీరయ్యకు ఎమ్మెల్సీ ఇచ్చి గౌరవించాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::



తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోదెం వీరయ్యకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవించాలని టిపిసిసి మీడియా కమ్యూనికేషన్స్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ కనుబుద్ది దేవా మంగళవారం ఒక పత్రిక ప్రకటన ద్వారా కోరారు. ఈ సందర్భంగా కనుబుద్ది దేవా మాట్లాడుతూ .. కాంగ్రెస్ పార్టీలో గత 35 సంవత్సరాలుగా కొనసాగుతూ నీతి నిజాయితీ నిబద్ధత కలిగిన వ్యక్తిగా నమ్మిన కాంగ్రెస్ పార్టీ కి విధేయుడుగా ఉంటూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం రూ.50 కోట్లు మంత్రి పదవి కూడా ఇస్తామని చెప్పిన ఎన్ని ప్రలోభాలు పెట్టిన పార్టీ ఫిరాయించకుండా కొనసాగారని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఉనికిని కాపాడుతూ నాయకులుకు కార్యకర్తలుకు అండగా నిలబడ్డారని, అధిష్టానం ఆలోచించి కాంగ్రెస్ పార్టీకి వీర విధేయుడుగా ఉన్న వీరయ్యకు ఎమ్మెల్సీ ఇచ్చి గౌరవించాలని విజ్ఞప్తి చేశారు.

# ఎల్ఆర్ఎస్ రుసుము తగ్గింపును సద్వినియోగం చేసుకోవాలి

బూర్గంపహాడ్ ,మార్చి 5,ప్రభాతవార్త:

ఎల్ఆర్ఎస్ రుసుము తగ్గింపును సద్వినియోగం చేసుకోవాలని బూర్గంపాడు తహసీల్దార్ ముజాహిద్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎల్ఆర్ఎస్ 2020 లో దరఖాస్తు చేసుకున్న వంటి (ఇంటి స్థల యజమానులకు) రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం జీవో ఎంఎస్ నంబర్ 28 ద్వారా ఈనెల 31 తేది వరకు 25శాతం రాయితీ కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నదని అన్నారు. కావున మండలంలోని ఎల్ఆర్ఎస్ దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చూసుకోవాలని తెలిపారు.



# లైన్‌మన్‌లకు ఘనసన్మానం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

లైన్ మన్ దివస్‌ను పురస్కరించుకుని మంగళవారం భద్రాచలం టౌన్ సెక్షన్ లో పనిచేసే విద్యుత్ కార్మికులందరికీ సీఎండీ ఆదేశాను సారం భద్రాచలం డివిజనల్ ఇంజనీర్ జీవన్ కుమార్, ఏడీఈ వేణు, ఏఈ రాజారావులు ఘన సన్మానం చేశారు. కార్యక్రమంలో రాఘవేంద్రరావు,జగ్గయ్య, రాజేశ్వరావు, త్రినాథ్ రెడ్డి,ప్రసాద్, శ్రీనివాస్ తటితరులు పాల్గొన్నారు.



# శైలో బంకర్ బాధితుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

## -నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

సత్తుపల్లి మార్చి 4 ప్రభాతవార్త:

సత్తుపల్లి మండలం కిస్తారం గ్రామ సమీపంలో సింగరేణి ఆధ్వర్యంలో నిర్మించిన శైలు బంకర్ ప్రభావం మూలంగా కిష్టారం అంబేద్కర్ నగర్ బీసీ కాలనీ వాసులు దుమ్ము ధూళి కాలుష్యం ప్రభావం వల్ల నాన ఇబ్బందులు పడుతున్నామని ఈ కాలనీవాసులు గత 23 రోజుల నుంచి బంకర సమీపంలో టెంట్ వేసుకొని నిరాహార దీక్షలు చేస్తున్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ మంగళవారం నిరాహార దీక్ష చేస్తున్న బాధితుల శిబిరం వద్దకెళ్లి శిబిరంలో కూర్చున్న పై కాలనీవాసులను సమస్యలను అడిగి ఎమ్మెల్యే తెలుసుకున్నారు. శైలో బంకర్ ప్రభావం మూలంగా పై కాలనీవాసులు పడుతున్న ఇబ్బందులను జిల్లా మంత్రులైన ఉప ముఖ్యమంత్రి రాష్ట్ర ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ల ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగరేణి సి ఎం డి బలరాం దృష్టికి తీసుకెళ్లి ఈ సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ బాధితులకు హామీ ఇచ్చారు. మీరు శిబిరానికి ఎలా వచ్చారో సీఎండీ బలరాం నాయక్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఇక్కడికి రప్పించాలని అప్పటిదాకా మేము నిరాహారదీక్ష ఇరమించమని బాధితులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది. మీ సమస్యను వారి దృష్టికి కూడా తీసుకెళ్తానని నిరాహార దీక్ష విరమించమని బాధితులకు ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానందు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మారోజు నాగేశ్వరరావు, మారోజు శీను, కదారి మదీనా, పాలకుర్తి రాజు, కొండ నాగరత్నం, వాడపల్లి నాగమణి, వాడపల్లి అరుణ, పాలకుర్తి మణిబాబు, వాడపల్లి కోటేశ్వరరావు, కోటిరెడ్డి కొత్త సాంబయ్య, రామాల నాగమణి, తాళ్ల కమలమ్మ, పాలకుర్తి రత్తమ్మ, మారోజు నాగరాజు, పాలకుర్తి ప్రవీణ్, పాలకుర్తి నాగేందర్, తదితరులు ఉన్నారు.



# కారు చీకటిలో వెలుగును అందిస్తున్న మీ సేవలు భేష్

## -అసిస్టెంట్ ఇంజనీర్ గొడ్డటి అంకారావు

వేంసూర్.మార్చి 4, ప్రభాతవార్త :

కారు చీకటిలో పల్లె,పట్టణ,నగర వాసులకు వెలుగు నందిస్తున్న విద్యుత్ లైన్ మెన్ ల సేవలు అభినందనీయమని,బలా బేష్ ప్రజా సేవకులారా అని వేంసూరు సెక్షన్ విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ గొడ్డటి అంకారావు అన్నారు.మంగళవారం విద్యుత్ లైన్ మెన్ ల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో గల సెక్షన్ కార్యాలయ ప్రాంగణంలో లైన్ మెన్ లకు,లైన్ ఇన్స్పెక్టర్ లకు,సిబ్బంది కు గొడ్డటి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.మిఠాయిలు పంపిణీ చేశారు.ముందుగా విద్యుత్ ధర్మాలను పాటిస్తూ సేవా రంగంలో అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటామని,అవినీతికి పాల్పడకుండా నిస్వార్థంగా,ధర్మబద్ధంగా విధులు నిర్వహిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో,సబ్ ఇంజనీర్ సాగరిక,సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ ముత్తురెడ్డి రమణారెడ్డి,లైన్ ఇన్స్పెక్టర్ గంధం వెంకటేశ్వరరావు,లైన్ మెన్ తాళ్లూరి వెంకటేశ్వరరావు,అసిస్టెంట్ లైన్ మెన్ రాజేష్,లక్ష్మణ్, లైన్ మెన్ రమేష్ లు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూములను పరిరక్షించాలి

## -జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలంలో ప్రభుత్వానికి సంబంధించిన ఖాళీగా ఉన్న భూములు రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండి ఎవరు కబ్జా చేసుకోకుండా పరిరక్షించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత రెవెన్యూ అధికారులకు సూచించారు. మంగళవారం చర్ల మండలంలో అధికారిక పనులలో పాల్గొని తిరిగి కొత్తగూడెం వెళుతూ భద్రాచలం అయ్యప్ప స్వామి దేవస్థానం పక్కన ఉన్న ఖాళీ స్థలమును ఆయన రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వ భూమి పరిధి ఎంతవరకు ఉన్నది దానికి సంబంధించిన వివరాలు రికార్డులో ఎంతవరకు నమోదయి ఉన్నది పూర్తి వివరాలు సేకరించాలని ఆర్డీవోకు సూచించారు. ఈ ఖాళీ స్థలంలో భవిష్యత్తులో ప్రజలకు ఉపయోగకరమైన నిర్మాణాలు చేపట్టడానికి వెసులుబాటు ఉంటుందని అందుకు తప్పనిసరిగా దాని వివరాలు పూర్తిస్థాయిలో సేకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, తాసిల్దార్ శ్రీనివాస్, ఆర్ ఐ నరసింహారావు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ప్రభుత్వ జూనియర్ కళాశాల దుమ్ముగూడెం నందు 5వ తేదీ నుండి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం చేశామని పరీక్షల నిర్వాహకులు చీఫ్ సూపరింటెండెంట్ వై. మల్లికార్జున్ రావు, డిపార్ట్మెంటల్ అధికారి బి. శ్రీనువాస్‌లు మంగళవారం తెలియజేశారు. ఈ పరీక్ష కేంద్రం లో ప్రథమ సంవత్సరం 210 మంది, ద్వితీయ సంవత్సరం 275, మొత్తం 485 మంది విద్యార్థులు హాజరు కానున్నారని పేర్కొన్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగు నీరు, మరుగుదొడ్లు సౌకర్యం మరియు ఆరోగ్య సిబ్బంది చేత ప్రథమ చికిత్స కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పరీక్ష కేంద్రాన్ని స్థానిక తహాసిల్దార్ సందర్శించి పరీక్ష ఏర్పాట్లను తనిఖీ చేశారు.



# చెక్కు కేసు కొట్టివేత

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

2017 సంవత్సరంలో సారపాకకు చెందిన చల్లపల్లి నాగేశ్వరరావు, వరంగల్ కు చెందిన కొత్త ఇందిరాపై రూ. 20 లక్షలు ఇవ్వాలని భద్రాచల జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు నందు చెక్ బౌన్స్ కేసు వేశారు. అట్టి కేసు నిరూపణ కాకపోవడంతో జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ కోర్టు న్యాయమూర్తి వి. శివ నాయక్ కేసు కొట్టి వేశారు. కొత్త ఇందిరా తరపున ముత్యాల కిషోర్ , దాసరి కవిత న్యాయవాదులు కేసును వాదించారు.

# ఏ.ఐ. ద్వారా సులభతర విద్యా బోధన

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**5వ తరగతి వరకు విద్యార్థులకు కనీస అభ్యాసన సామర్థ్యాల పెంపు లక్ష్యం**

**ఖమ్మం జిల్లాలో 7 పాఠశాలల్లో పైలెట్ ప్రాజెక్టు అమలు**

**ఏ.ఐ. తరగతి విద్యా బోధనను పరిశీలించిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం , మార్చి 04, ప్రభాత వార్త :**
సర్కారు బడిలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (కృత్రిమ మేథ)ను వినియోగిస్తూ విద్యార్థులకు సులభతరంగా విద్యా బోధన చేసేందుకు చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ 53వ డివిజన్ ఎన్.ఎస్.పి. కాలనీలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ఏ.ఐ. విద్యా బోధనను పరిశీలించి, ఏ.ఐ. విద్యా బోధనకు అవలంబిస్తున్న పద్ధతులను తెలుసుకున్న కలెక్టర్ ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏ.ఐ.) ను వినియోగిస్తూ విద్యార్థులను ఆకట్టుకునేలా సులభ రీతిలో బోధన ప్రారంభించాలని అన్నారు. విద్యార్థులకు మంచి లెర్నింగ్ ఎక్స్పీరియన్స్ దక్కేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగాత్మకంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో ప్రాథమిక పాఠశాల విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పెంచేందుకు ఏ.ఐ. సహాయంతో నూతన బోధన పద్ధతులను ప్రవేశపెట్టిందని, మన ఖమ్మం జిల్లాలో 7 ప్రభుత్వ పాఠశాలల్లో ముందస్తుగా పైలెట్ ప్రాజెక్టు క్రింద ఏ.ఐ. విద్యా బోధనను ప్రారంభిస్తున్నామని, ఖమ్మం అర్బన్ ప్రాంతంలో నాలుగు పాఠశాలలు, నేలకొండపల్లి మండలం సింగిరెడ్డి పాలెంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, సత్తుపల్లి మండలంలోని సిద్ధారం, ఎన్టీఆర్ నగర్ లలో ప్రాథమిక పాఠశాలలో ఈ బోధన ఏర్పాటు చేశామని అన్నారు.ఏ.ఐ. కోర్సు ప్రతి విద్యార్థికి ప్రత్యేకంగా ఉంటుందని, విద్యార్థి సామర్థ్యాన్ని అంచనా వేస్తూ దానికి అనుగుణంగా బోధన జరిగేలా ఏ.ఐ. కోర్సులు రూపొందించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో 5వ తరగతి వరకు చదివే విద్యార్థులకు కనీస అభ్యాస సామర్థ్యాలు పెంచేలా ఏ.ఐ. ను వినియోగించడం జరుగుతుందని, పిల్లలు తెలుగు, ఆంగ్లం బాగా చదివి, రాసేలా, గణిత అంశాల్లో పట్టు సాధించేలా చూడడమే ఈ కార్యక్రమం లక్ష్యమని అన్నారు. ప్రభుత్వ ప్రాథమిక ఎన్.ఎస్.పి. పాఠశాలలో 3 నుండి 5వ తరగతిలో వెనకబడిన ప్రతి 10 మంది విద్యార్థులను ఎంపిక చేసి, ప్రస్తుతం తెలుగు, గణితంలో ఏ.ఐ. ద్వారా పాఠాలను బోధించడం జరుగుతుందని అకడమిక్ మానిటరింగ్ అధికారి రవి కుమార్ కలెక్టర్ కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పాఠశాలల్లో ఏఐ పాఠాలు నేర్చుకుంటున్న చిన్నారులతో ముచ్చటించారు. పిల్లలతో ఏ.ఐ. ద్వారా తెలుగు చదివించి వాటి అర్థం అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ మానిటరింగ్ అధికారి కె. రవి కుమార్, ఎం.ఈ.ఓ. శైలజా లక్ష్మీ, జి.సి.డి.ఓ. తులసి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుర్రి వెంకన్న, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.



ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్లూరల్, ఖమ్మం రూరల్



## జేఎన్టీయూహెచ్ పరీక్షా ఫలితాలలో ప్రియదర్శిని విద్యార్థినుల ప్రతిభ

**ఖమ్మం విద్యా విభాగం మార్చి 4, ప్రభాతవార్త:**
జేఎన్టీయూహెచ్ సోమవారం విడుదల చేసిన ద్వితీయ తృతీయ సంవత్సర మొదటి సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో ప్రియదర్శినికి చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. తృతీయ సంవత్సరం సి ఎస్ సి విభాగానికి చెందిన విద్యార్థినులు బోయినపల్లి త్రివేణి 9.25, తేజావత్ అరుణ 8.95, కల్లెపొగు మేఘన శ్రీ 8.8 ఏఐడీ విభాగానికి చెందిన రాసాల రితిక 9.05, మాడిపల్లి సుగంధిక 8.85, లక్ష్మీ శరణ్య పల్లెర్ల 8.7, సి ఎస్ ఎం విభాగానికి చెందిన షేక్ అయేషా అంజుమ్ 8.65, వడ్డే నిహారిక 8.55, ఈసీఈ విభాగానికి చెందిన మంజూష 8.8, మోనిక 8.75. ను కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ మా కళాశాల ఉన్నత విద్యా ప్రమాణాలను నిర్దేశించుకున్నామని, ప్రధానంగా గ్రామీణ మరియు ఆర్థికంగా వెనుకబడిన నేపథ్యం నుండి విద్యార్థులు ఇక్కడికి వస్తారని, వారు తమ ఆశలు కలలను మాత్రమే కాకుండా, వారి కుటుంబాల ఆశలు కలలను కూడా సాధించే విధంగా కష్టపడాలని, ప్రతి విద్యార్థిలో నేర్చుకోవడం పట్ల మక్కువ కలిగి ఉండాలనే ఉత్సాహాన్ని నింపడం ద్వారా సమగ్రమైన నాణ్యమైన విద్యను అందించడానికి మేము మా వంతు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి గోపాల్ కళాశాలకు చెందిన అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు పక్షపాత ప్రభుత్వం కాంగ్రెస్



**సీతారామతో గోదావరి కృష్ణా జలాలు అనుసంధానం**

**వైరా ప్రాజెక్టులోకి గోదావరి జలాలు సస్యశ్యామలం కానున్న సాగర్ ఆయకట్టు**

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గా ప్రసాద్**

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి**
సీతారామ ప్రాజెక్ట్ పూర్తిచేసి కాంగ్రెస్ రైతు పక్షపాత ప్రభుత్వమని నిరూపించుకుందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో జరిగిన సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ.... బడుగు, బలహీన వర్గాల ప్రజలకు, రైతులకు అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందించడమే గాక అభివృద్ధి చేయటం కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని అన్నారు. సీతారామ ప్రాజెక్టు నుండి గోదావరి జలాలను రాజీవ్ కెనాల్ ద్వారా వైరా రిజర్వాయర్ కు నీటిని విడ దల చేయడం జరిగిందని దీంతో సాగర్ ఆయకట్టు పరిధిలో రైతులు కళ్ళల్లో ఆనందం వెల్లి విరుస్తు ందని అన్నారు. గోదావరి నది కృష్ణా నదీ జలాల అనుసందానం కోసం ఎంతో మంది రైతులు తమ విలువైన భూములను వదులుకొని ప్రభుత్వానికి సహకరించినందుకు ఆ కాలువలో నీరు రావటం, అదే రోజు భూముల రైతుల ఖాతాల్లోకి డబ్బులు రావడం శుభసూచికమని, ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ తరపున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వీరితో పాట టిపిసిసి, జిల్లా ఓ బి సి సెల్ అద్యక్షులు పుచ్చకాయల వీర భద్రం, జిల్లా ఎస్సీ సెల్, మైనారిటీ సెల్ అద్య క్షులు మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ రషీద్,రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు జెరిపోతుల అంజనీ కుమార్, జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్య నారాయణ, బోయిన వేణు,పాలేరు నియోజ కవర్గ సేవాదళ్ అద్యక్షులు బచ్చలికూరి నాగరాజు, గుడిపూడి వేంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవస్థీకృత నేరాలకు పాల్పడుతున్న వ్యక్తుల అరెస్టు

**కటకటాల్లో ఇరువురు రౌడీ షీటర్లు**

**టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ వెల్లడి**

**క్రైమ్ ఖమ్మం మార్చి 4 ప్రభాతవార్త**



గత కొంతకాలంగా నగరంలో పలు నేరాలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న రౌడీ షీటర్లు నవీన్ మరో పాత నేరస్తుడు విజయ కుమారులను టూ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసి రిమైండర్ తరలించారు, ఇన్స్పెక్టర్ బొమ్మెర బాలకృష్ణ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి, విజిబుల్ పోలీస్ సింగ్ లో భాగంగా సోమవారం టిఆర్ఎస్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఎన్ఎస్పీ కాలనీలో పోలీసులు పెట్రోలు చేస్తున్న క్రమంలో అనుమానస్పదంగా పారిపోతున్న ఇద్దరు వ్యక్తులను వెంటబడి పట్టుకున్నారు, ఈ సందర్భంగా వారిని విచారించగా ద్వారకా నగర్ ప్రాంతానికి చెందిన పాత నిందితులు నవీన్ విజయకుమార్ గుర్తించి అదుపులోకి తీసుకున్నారు, గత నెల తొమ్మిదో తేదీన ఎన్ఎస్పీ కాలనీలో స్కూటీపీ వెళుతున్న వ్యక్తిని ఆపి బెదిరించి బ్యాగులో ఉన్న రూమ్ 30000 నగదు దొంగిలించి పరారయ్యారు, అదేవిధంగా ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కవిరాజు నగర్ లో కూడా గత నెల 14వ తేదీ అర్ధరాత్రి మోటార్ సైకిల్ పై వెళ్తున్న వ్యక్తి కళ్ళల్లో కారం చల్లి బ్యాగు లాక్కోవడానికి ప్రయత్నించారు. ఈ కేసులోని మొదట వ్యక్తి నవీన్ గత కొన్ని సంవత్సరాల నుంచి రోడ్లపై గొడవలు సృష్టిస్తూసెటిల్మెంట్లు సెటిల్మెంట్లు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ అనే కేసుల్లో నిందితులుగా ఉన్నాడు, వీటితోపాటు మరో రెండు అత్యాయత్నం కేసుల్లో కూడా సుమారు పది కేసుల్లో ఈ నిద్రగా ఉండి అప్పట్లో జైలుకు వెళ్లి బెయిల్ పై వచ్చాడు నిందితులిద్దరునీ అరెస్ట్ చేసి కోట్లు హాజరు పరచగారిమాండ్కు తరలించారని ఇన్స్పెక్టర్ తెలిపారు

## ప్రధాన మంత్రి ఇంటర్న్ షిప్ కోసం దరఖాస్తు సమర్పించాలి

**జిల్లా పరిశ్రమల అధికారి టి. సీతారాం**

**ఖమ్మం, మార్చి 04, ప్రభాతవార్త :**
మార్చి 11 లోపు ప్రధాన మంత్రి ఇంటర్న్ షిప్ కోసం దరఖాస్తు సమర్పించాలని జిల్లా పరిశ్రమల అధికారి టి. సీతారాం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రధాన మంత్రి ఇంటర్న్ షిప్కి ఎంపికైన విద్యార్థులకు నెలవారి ఐదువేల రూపాయల భత్యం, ఒకేసారి 6 వేల రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందని, 12 నెలల పాటు ఇంటర్న్ షిప్ కాల వ్యవధిలో కనీసం ఆరు నెలల ఉద్యోగ శిక్షణ ఉంటుందని, వాస్తవ ప్రపంచ అనుభవాన్ని పొందేందుకు వృత్తిపరమైన వాణిజ్య నెట్వర్క్ రూపొందించి ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకునేందుకు ఇంటర్న్ షిప్ ఉపయోగపడుతుందని అన్నారు. 21 నుంచి 24 సంవత్సరాల వయస్సు గల యువ త ఇంటర్న్ షిప్ కోసం దరఖాస్తు చేసుకో వాలని, వీరి కుటుంబంలో ఎవరు ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండకూడదని, గత సంవత్స రపు కుటుంబ సంవత్సర ఆదాయం 8 లక్షల లోపు ఉండాల ని, పదవ తరగతి, ఇంటర్, ఐటిఐ, పాలి టెక్నిక్, డిప్లొమా, డిగ్రీ చదివిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు ప్రక్రియ మార్చి 11 లోపు పూర్తి చేయాలని ఆస క్తి అర్హత కలవారు pminternship. mca.gov.in పోర్టులో లాగిన్ చేసి ఆసక్తి గల వివిధ రంగాలలో అవకాశాలు అన్వేషించి గరిష్టంగా ఐదు ఇంటర్న్ షిప్ లను ఎంపిక చేసుకోవచ్చని, ఇతర వివరాల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1800 11 6090 లో సంప్రదించాలని జిల్లా పరిశ్రమల అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మార్చి 6న జాబ్ మేళా

**జిల్లా ఉపాధి అధికారిణి మాధవి**

**ఖమ్మం, మార్చి 04, ప్రభాతవార్త**
జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు ఈ నెల 6న గురువారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.హైదరాబాద్ లోని వై.ఎస్.కె. ఇన్ఫో టెక్ ప్రైవేటు లిమిటెడ్ లో అసెంబ్లింగ్ ఆపరేటర్, టెక్నికల్ టీమ్ సపోర్ట్, క్వాలిటీ చెకర్స్ ఖాళీల కొరకు ఎస్.ఎస్.సి., ఐ.టి.ఐ., ఏదేని డిగ్రీ పాస్, ఫెయిల్ అర్హత గల వారు దరఖాస్తు చేసుకోవాలని, ఎంపికైన వారికి వేతనం 16 వేలు ఉంటుందని అన్నారు. అలాగే హైదరాబాద్ లోని జి.జే. సొల్యూషన్స్ ఇండియా ప్రైవే ట్ లిమిటెడ్ లో కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ ఖాళీల కొరకు ఏదేని డిగ్రీ అర్హత కలవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# ప్రేమతో నిండిన హృదయమే నిజమైన సంపద

**- కరకగూడెం ఎస్సై రాజేందర్**

**- ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం**

**- వలస ఆదివాసీలకు దుప్పట్లు పంపిణీ**



కరకగూడెం, ప్రభాతవార్త:

ప్రేమతో నిండిన హృదయమే నిజమైన సంపదని కరకగూడెం ఎస్సై రాజేందర్ అభిప్రాయపడ్డారు. మంగళవారం ఖిప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ ఆఫ్ సికింద్రాబాద్ఖిసభ్యులు, కరకగూడెం గ్రామీణ వైద్యులు షేక్ సోందుపాషా ఆధ్వర్యంలో మండలంలోని అంగోరుగూడెం వలస ఆదివాసీ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్సై పాల్గొని సుమారు 50 కుటుంబాలకు దుప్పట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....సమాజ సేవలో ఎనలేని సంతృప్తి దాగివుంటుందని ప్రతీ ఒక్కరూ ప్రస్తుత రోజుల్లో అభాగ్యులకు ఏదో రూపంలో అండగా నిలబడలన్నారు. అంతేకాకుండా ఏజెన్సీలో ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ వారి సేవలు అభినందనీయంమని ప్రసంసించారు. అనంతరం ఫౌండేషన్ సభ్యులు సోందుపాషా మాట్లాడుతూ..ప్రజల అవసరాలను గుర్తించి రానున్న రోజుల్లో పేదలకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి

**- అవసరమైతే స్పేర్‌మోటర్లను అందుబాటులో ఉంచుకోవాలి**

**- మణుగూరు మున్సిపాలిటీలో పంప్‌హౌజ్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే పాయం**



మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 4 ః

వేసవిని దృష్టిలో ఉంచుకొని అధికారులు మంచినీటికొరత లేకుండా చర్యలు తీసుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు మున్సిపాలిటీలోని చినరావిగూడెం పంప్‌హౌజ్‌ను సందర్శించి పరిశీలించారు. ఎట్టిపరిస్థితుల్లో మంచినీటి సరఫరాకు ఇబ్బంది తలెత్తవద్దని, ఎప్పటికప్పుడు మోటార్లను మెయిటెనెన్స్ చేయాలని అన్నారు. అవసరమైతే స్పేర్‌మోటార్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. మంచినీటి కొరతరాకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందస్తుగా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ సత్య, మణుగూరు మండల, పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, శివసైదులు, యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్‌రెడ్డి, శ్రీనీలకంఠేశ్వరస్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు కూచిపూడి బాబు, కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో పర్యటించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 4 ః



మణుగూరులో జిల్లాకలెక్టర్ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మంగళవారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా తొలుత మణుగూరు తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం బీటీపీఎస్ రైల్వేలైన్ నిర్మాణంలో భూములో కోల్పోతున్న రైతులతో హైకోర్టు ఆదేశాలమేరకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మణుగూరు తహశీల్దార్ వి.రాఘవరెడ్డి, బీటీపీఎస్ రైల్వేలైన్ నిర్వాసిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

**- ప్రభుత్వ ఏరియా అస్పత్రిని సందర్శించిన జిల్లా కలెక్టర్**

మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిని మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సందర్శించి పరిశీలించారు. ఆస్పత్రిలో ప్రతివార్డును స్వయంగా పరిశీలించి వైద్యసేవలను అడిగితెలుసుకున్నారు. సమస్యలు ఏవైనా ఉంటే తనదృష్టికి తీసుకురావాలని, పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కంటివైద్య శిబిరాల వివరాలను నేత్రవైద్యాధికారి డాక్టర్ సంజీవరావును అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యశిబిరాల్లో పాల్గొన్న జిల్లా అధికారులు, ఎమ్మెల్యేలు, ఎస్ఎఫ్‌డీసీ చైర్మన్‌లతో ఉన్న బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్, ఆర్ఎంవో డాక్టర్ గౌరీప్రసాద్, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా శ్రీవేంకటేశుని బ్రహ్మోత్సవాలు

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 4 ః

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీలోని శ్రీఅభయాంజనేయ విష్వక్సేన సహిత శ్రీపద్మావతి ఆవడాళ్ సమేత శ్రీవేంకటేశ్వరస్వామివారి 10వ వార్షిక బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీసుదర్శనహోమం, మహాపూర్ణాహుతి, చక్రస్నానం, పుష్పయాగం, సప్తవర్ణములు తదితర పూజా కార్యక్రమాలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి తరలివచ్చిన భక్తులకు అన్నప్రసాదాలు అందజేశారు. ఈ బ్రహ్మోత్సవాల్లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఏరియా జీఎం దుర్గం రామచందర్-సుమతి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏరియా అధికారులు, ఆలయకమిటీ సభ్యులు టి.లక్ష్మీపతిగౌడ్, ఆర్.శ్రీనివాస్, డాక్టర్ శేషగిరిరావు, సీతారాంరెడ్డి, పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాలకు తరలి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందిలేకుండా ఆలయకమిటీ ఆధ్వర్యంలో అన్ని సౌకర్యాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.








# శ్రీవేంకటేశునికి ప్రత్యేకపూజలు

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 4 ః



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీలోని శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరై స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సీఐ సతీష్‌కుమార్, మణుగూరు మండల, పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, శివసైదులు, మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ వి.కృష్ణంరాజు, సెక్రెటరీ గట్టయ్య, నీలకంఠేశ్వరస్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు కూచిపూడి బాబు, కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ముస్లిం ఉద్యోగులకు విధుల్లో వెసులుబాటు కల్పించాలి

**- మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎంకు ఐఎన్‌టీయూసీ నేతల వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 4 ః



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో పవిత్ర రంజాన్ నెలను పరస్కరించుకొని సింగరేణి ముస్లిం ఉద్యోగులకు సహిరి ఇఫ్తార్ సమయాలలో విధుల్లో వెసులుబాటు కల్పించాలని కోరుతూ ఏరియా ప్రాతినిధ్య సంఘం(ఐఎన్‌టీయూసీ) ఆధ్వర్యంలో మంగళవారం ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ ఏరియా వైస్‌ప్రెసిడెంట్ వి.కృష్ణంరాజు, కార్యదర్శి షాబుద్ధీన్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మహిళలకు క్రీడాపోటీలు

**- మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 4 ః



నేడు సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీలోని భద్రాద్రి స్టేడియం నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా సింగరేణి కుటుంబాల మహిళలకు, యువతులకు క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం సాయంత్రం 5గంటల నుంచి క్రీడాపోటీలు నిర్వహించి విజేతలకు ఈ నెల 8న బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. బాల్‌త్రో, బాల్‌ఇన్‌బాస్కెట్, బాంబ్‌ఇన్‌సిటీ తదితర పోటీలు నిర్వహించడం జరుగుతుందని, పెద్దఎత్తున మహిళలు, యువతులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం..

## - నాలుగు పరీక్షా కేంద్రాల ఏర్పాటు..

ఇల్లందు, మార్చి 4, ప్రభాతవార్త:



పట్టణంలోని 4 పరీక్ష కేంద్రాల్లో ప్రథమ, ద్వితీయ పరీక్షలు రాసే విద్యార్థులు మొత్తం 1880. కాగా ప్రభుత్వ జూనియర్ కళాశాల, తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల, సాహితి జూనియర్ కళాశాల, శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. విద్యార్థులకు మంచినీరు, వైద్య సౌకర్యాలను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా ఐదు నిమిషాలు ఆలస్యమైనా పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలని ఇంటర్ బోర్డు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా, ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి వెంకటేశ్వర్రావు విద్యార్థులకు సూచించారు.

## - హాల్ టికెట్ ఇవ్వకుండా ఉండొద్దు:



వెంకటేశ్వరరావు, ఇంటర్మీడియట్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారి

విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుండా ఫీజుల పేరుతో ఇబ్బందులు గురిచేసినట్లు తన దృష్టికి వస్తే తగు చర్యలు తప్పవు. కాలేజీలో యాజమాన్యాలు హాల్ టికెట్లు ఇవ్వకుంటే నెట్ సెంటర్ వద్దకు వెళ్లాలన్నారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులు 10వ తరగతి హాల్ టికెట్ నెంబర్, డేట్ అఫ్ బర్త్ చెప్పి హాల్ టికెట్ ను పొందాలన్నారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఇంటర్ ప్రథమ సంవత్సర హాల్ టికెట్ నెంబర్, డేట్ అఫ్ బర్త్ చెప్పి హాల్ టికెట్ తీసుకొని పరీక్షలు రాయవచ్చు. ఎలాంటి ఫీజులు చెల్లించాల్సిన అవసరం లేదని, కేవలం పరీక్ష ఫీజు చెల్లిస్తే చాలని అడ్మిషన్ల సమయంలో కళాశాల యాజమాన్యాలు చెప్పినట్టుగా ఎవరైనా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం. తప్పుడు మార్గాలలో కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బందులను గురి చేయవద్దు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా శ్రీపాల్ రెడ్డి విజయం

టేకులపల్లి , ప్రభాతవార్త:



నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పిఆర్టియు సంఘం అభ్యర్థి శ్రీ పింగళి శ్రీపాల్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిచారు. మంగళవారం పిఆర్టియు టేకులపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విజయోత్సవ సంబరాలు నిర్వహించుకుని స్థానికులకు మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు రవీందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ పింగళి శ్రీపాల్ రెడ్డి ని గెలుపుకే ఓట్లు వేసినా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు సంఘం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చే విధంగా కృషి చేస్తామని వారు తెలిపారు. ఉపాధ్యాయుల కష్టనష్టాలలో వెన్నుండి ముందుకు నడిపిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు విజయనిర్మల, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి మోతిలాల్, బి రమేష్ బాబు, జిల్లా నాయకులు టి బాలాజీ, డిపన్న లాల్, శివలాల్గారు శంకర్, సైదులు, నాగలక్ష్మి, మురళీ ధరర్రావు, వెంకట్ రెడ్డి, స్వరూప రాణి తదితరులు పాల్గొన్నారు.

# లైన్ మ్యాన్ దివస్ సందర్భంగా లైన్ మ్యాన్ దేవి సింగ్ కు సన్మానం

టేకులపల్లి, ప్రభాతవార్త:



లైన్ మ్యాన్ దివస్ సందర్భంగా బొమ్మనపల్లి క్లస్టర్ పరిధిలోని సులానగర్లో పనిచేస్తున్న లైన్ మ్యాన్ భూక్యా దేవ్సింగ్ ను ఆ శాఖ ఆధ్వర్యంలో కర్నాటి వరుణ్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు.. విద్యుత్ శాఖ ఆదేశాల మేరకు సంస్థలో పనిచేస్తున్న కార్మికులందరినీ సమావేశం ముందస్తు జాగ్రత్తలు వాడవలసిన పరికరాలపై ఆహ్వాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొమ్మనపల్లి ఏఈ పిండిపూలు బుజ్జి కన్నయ్య, వసీం పాషా, ఎస్ కే యాకూబ్, డి చరణ్, ఏ ఆర్ ఎం లచ్చు, భాష, ఏఎల్ఎం డీ లచ్చు, కుమార్, శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ ప్రతిష్టకు శంకుస్థాపన కార్యక్రమం లో పాల్గొన్న కోరం సురేందర్

టేకులపల్లి, ప్రభాత వార్త:



మంగళవారం టేకులపల్లి మండలం బిల్లుడుతండా (ప) రామకిష్టపురం గ్రామం నందు బొడ్రాయి, ముత్యాలమ్మ, శ్రీ ఆంజనేయస్వామి ఆలయ ప్రతిష్టకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శంకర్,బోస్,చిన్న,బిచ్చ రమేష్, బిక్కు, హతిరం,గుగులోత్ రమేష్, రాజు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

## - పరీక్ష కేంద్రానికి విద్యార్థులు అర్ధగంట ముందే చేరాలి

టేకులపల్లి, ప్రభాతవార్త:

ఈనెల 5వ తేదీ నుండి నిర్వహించబోయే ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఇన్విజిలేటర్స్ లకు డిఓ కె. ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూవిద్యార్థులు పరీక్ష రాసే హాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని వారికి టాయిలెట్స్ వాటర్ సంబంధిత మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని చెప్పారు. ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్ష రాసే ముందు ఐదు నిమిషాల ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులు మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో నుండి ప్రశ్న పత్రాలను తీసుకురావాలని అన్నారు. మాస్ కాపీయింగ్ పాల్పడేందుకు వీలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పరీక్ష కేంద్రంలో 144 సెక్షన్ అమలు లో ఉంటుందని అన్నారు. పరీక్షలు నిర్వహించే ఆవరణలో జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని తెలిపారు. ఇంటర్ బోర్డు పరీక్ష నియమలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కే బసవమ్మ ఇన్విజిలెటర్స్ పాల్గొన్నారు.






ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# ఓసిని సందర్శించిన ఎమ్మెల్యే కోరం..

## - భయపడవద్దని కార్మికులకు భరోసా..

ఇల్లందు, మార్చి 4, ప్రభాతవార్త:



ఇల్లందు ఏరియా జెకె5 ఓసి ఈనెల 31వ, తేదీతో కాలపరిమితి ముగియనున్న సందర్భంగా కార్మికులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఈ క్రమంలో మంగళవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య ఓసి ని సందర్శించి ఆందోళన గురికావద్దని కార్మికులకు భరోసా ఇచ్చారు. అనంతరం అక్కడి పరిస్థితులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ పనిచేస్తున్న కార్మికులను ఇతర ప్రాంతాలకు బదిలీ చేయొద్దని అధికారులను కోరారు. పూసపల్లి ఓసి ప్రారంభం అయ్యేంతవరకు ఇక్కడే కొనసాగించాలన్నారు. ఇల్లందు ప్రాంత మనుగడ కోసం పాటుపడతానన్నారు. విస్తరణ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర మంత్రులను కలిసి సమస్యను పరిష్కరిస్తానని కార్మికులకు, అధికారులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దొడ్డ డేనియల్, ఐ ఎన్ టి సి నాయకులు, సింగరేణి అధికారులు, కార్మికులు ఉన్నారు.

# తునికకు టెండర్లు నిర్వహించాలి

## - న్యూ డెమోక్రసీ

గుండాల, మార్చి 4 ప్రభాతవార్త:




ఏజెన్సీ ప్రాంతంలో రైతులకు రెండో పంట లాంటి తునికాకు టెండర్లు నిర్వహించడంలో ప్రభుత్వం జాప్యం చేస్తుందని వెంటనే తునికి టెండర్లు నిర్వహించాలని సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మంగళవారం గుండాల రేంజర్ కు వినతిపత్రం సమర్పించారు. తునికాకు టెండర్లు నిర్వహించ నీ పక్షంలో డిపార్ట్మెంట్ ద్వారా తునికాకు సేకరణ ప్రారంభించాలని తునికాకు సేకరణ సందర్భంలో జరిగే ప్రమాదాలకు ఇన్సూరెన్స్ కల్పించాలని తునికాకు ఆకు రేటు 50 ఆకులకు ఐదు రూపాయలు చెల్లించాలని ఇతర పనులకు 30 శాతం చెల్లించాలని కోరారు. తునికాకు సేకరణ ద్వారా లక్షల రూపాయలు ఆదాయం వస్తున్న ప్రభుత్వం తునికాకు టెండర్లు నిర్వహించడంలో వైఫల్యం చెందుతుందని. తక్షణమే తునికకు టెండర్లు నిర్వహించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో గుండాల మాజీ సర్పంచ్ కోరం సీతారాములు, వీసం కృష్ణ. పెంటయ్య యాసారపు వెంకన్న. లాలు, నరేష్ పాయం నాగేశ్వరరావు. మాదాల అశోక్ మానాల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి 8 వరకు మెగా లోక్ అదాలత్

టేకులపల్లి, ప్రభాతవార్త:




సత్వర న్యాయం అందించే ఉద్దేశంతో వహిస్తున్న లోక్ అదాలత్ కేసులు సత్వర పరిష్కారానికి వేదికగా మారుతుందని టేకులపల్లి ఎస్ఐ పోగుల సురేష్ అన్నారు. టేకులపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 5నుంచి 8 వరకు నిర్వహించే మెగా లోక్ అదాలత్ లో పాల్గొనాలని ఎస్సై పోగుల సురేష్ అన్నారు. మంగళవారం టేకుపల్లి పోలీస్ స్టేషన్ లో అయినా మాట్లాడుతూ కేసుల్లో రాజి పడ దగిన వారు ఉచిత న్యాయ సేవ అధికార సంస్థ 5 నుంచి 8 వరకు ఇల్లందు కోర్టులో మెగా లోక్ అదాలత్ ఉందని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఘనంగా లైన్‌మెన్ దివాస్ వేడుక

**- వేసవి చర్యల ప్రణాళికపై అవగాహన**

**- 33కెవి గట్టుగూడెం ఫీడర్ ప్రారంభించిన ఎస్ఇ**

దమ్మపేట, మార్చి 4 ప్రభాతవార్త:



టి జి ఎన్ వి డి ని ఎల్ ఆధ్వర్యంలో మంగళవారం లైన్‌మెన్ దివాస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ నేపధ్యంలో గంగారం 132కెవి సబ్‌స్టేషన్ నుండి కొత్త 33కెవి గట్టుగూడెం ఫీడర్ ఎస్ఇ జి మహేందర్, డిఇ నందయ్య, ఎడిఇ వెంకటరత్నం, ఎఇఎస్ తదితరులు ప్రారంభించారు. అనంతరం వేసవి చర్యల ప్రణాళికపై పలు సూచనలు చేశారు. ఇప్పటికే 344 ఎఎంపిఎస్ లోడ్ అవుతున్న 33కెవి మందలపల్లి ఫీడర్ నుండి లోడ్ విభవజన చేయడానికి చేపట్టిన తాజా విభజన చట్టం ద్వారా 110 ఎఎంపిఎస్ 33కెవి గట్టుగూడెం ఫీడర్‌కు మార్చి ప్రస్తుతం 33కెవి మందలపల్లి ఫీడర్‌లోడ్ 220 ఎఎంపిఎస్‌కు తగ్గింది. ఈ కొత్తఫీడర్ ప్రారంభంతో మందలపల్లి ఫీడర్‌పై భారాన్ని తగ్గించడం ద్వారా మరింత మెరుగైన నాణ్యమైన విద్యుత్ వినియోగదారులకు అందుతుందని ఎస్ఇ మహేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పిడిసిఎల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి బకాయిలను వెంటనే చెల్లించాలి

**- బీఎంఎస్ నేత మాధవ్‌న ఆయక్**

కొత్తగూడెం, మార్చి 4 – ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి బకాయిలను వెంటనే చెల్లించాలని, మొత్తం రూ.35,645 కోట్లు చేరిన తెలంగాణ ప్రభుత్వ బకాయిలను వసూలు చేయడంలో గెలిచిన సంఘాల వైఫల్యం చెందాయని, సింగరేణి బకాయిల వసూలులో నిష్క్రియంగా ఉన్న ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ అని ఏబీకేఎంఎస్ బీఎంఎస్ కార్యదర్శి పి. మాధవ నాయక్ ఆరోపించారు. మంగళవారం కొత్తగూడెం లో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) కార్పొరేట్, కొత్తగూడెం ఏరియా కార్యకర్తల సమావేశం కార్పొరేట్ ఉపాధ్యక్షులు జి.వి. కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... 2024 డిసెంబర్ నాటికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన ట్రాన్స్‌కో, జెన్‌కో సంస్థలు సింగరేణికి ..35,645 కోట్లు బకాయి ఉంచాయని పేర్కొన్నారు. ఈ బకాయిలు చెల్లించకపోవడం వల్ల సింగరేణి ఆర్థికంగా తీవ్రంగా దెబ్బతిని, సంస్థ మనుగడకే ముప్పు ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ..25,000 కోట్ల బకాయిలు ఉండగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కనీసం బొగ్గు కొనుగోలు చేసిన డబ్బులు కూడా సింగరేణికి ఇవ్వడం లేదని అన్నారు. ఈ విధంగా రాష్ట్ర ప్రభుత్వాలు సింగరేణిని తమ అవసరాల కోసం వాడుకుంటూ, సంస్థ ఆర్థిక స్థితిని మరింత సంక్షోభంలోకి నెడుతున్నాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు రెండూ సింగరేణిని తిగిలీగా మార్చుకున్నాయి. కానీ సంస్థ అభివృద్ధికి మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని, సింగరేణి కార్మికులు గెలిచిన కార్మిక సంఘాల వైఫల్యాన్ని ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల్లో రాజకీయ నాయకులు డబ్బు, అధికారాన్ని ఉపయోగించి జోక్యం చేసుకుని, ..మోసపూరిత హామీలతో కార్మికులను మోసం చేశారని విమర్శించారు. ఇప్పుడు ఈ సంఘాలు బకాయిల వసూలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయి. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని, లేదంటే బీఎంఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. మరలా జాతీయ కార్యదర్శిగా ఎన్నికైనందున పి.మాధవ నాయక్‌ను కార్యకర్తలు అందరూ ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో టి.ఎస్. పవన్ కుమార్ (చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ), బి. రాంసింగ్ (కేంద్ర ఉపాధ్యక్షుడు), మొగిలిపాక రవికుమార్ (కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడు), ఊట్ల గణేష్ (కార్పొరేట్ కార్యదర్శి), వి. నాగ ప్రసాద్ (కొత్తగూడెం ఏరియా కార్యదర్శి), సంగం చందర్, వి. వెంకటేశ్వర్ రావు (పెన్షనర్ అసోసియేషన్ అధ్యక్షుడు), ఐ. నాగేశ్వర రావు (కాంట్రాక్ట్ వర్కర్స్ ప్రధాన కార్యదర్శి), లట్టి జగన్ మోహన్, టివి.సూరి, జి. వెంకట రెడ్డి, ఎం. శ్రీనివాస్, ఉప్పు శ్యామ్ సుందర్, బి. సుందర్ రావు, బాలకృష్ణ, ఠాగూర్, శ్రవణ్ కుమార్, కె.రాజేష్, వీర కుమార్, నరేంద్రబాబు, అల్లి ప్రకాష్, లీ. మోహన్ రావు, బి.శ్రీనివాస్, రాజేష్, ప్రసాద్, భాగ్యలక్ష్మి, భానుప్రియ, అనుషా తదితరులు పాల్గొన్నారు.

## అసంఘటితరంగ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

అశ్వారావుపేట రూరల్, మార్చి 4 ప్రభాతవార్త:




పరిశ్రమలు, వివిధ రంగాల్లో పనిచేసే అసంఘటితరంగ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. మంగళవారం 73వ షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్ డ్రాఫ్ట్ కనీస వేతనాల జీవోలను సవరించాలని సిఐటియు రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా స్థానిక పెట్రోల్ బంక్‌లు షాప్‌లు, పరిశ్రమలలో కార్మికులను కలుసుకొని వారి సమస్యలు తెలుసుకొని విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ కార్మికుల వేతనాల జీవో ప్రతీ ఐదు సంవత్సరాలకు సవరించాల్సి ఉన్నప్పటికి గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం నేటి కాంగ్రెస్ ప్రభుత్వం రెండు పారిశ్రామిక యజమానులకు వత్తాసు పలికే విధంగా కార్మికుల వేతనాలు పెంచడం లేదని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలు పెంచాల్సిన తరుణంలో జీవోల సవరణ పేరుతో తగ్గించి తనవర్గ నైజాన్ని సాటుకుందని అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత కార్మికుల వేతనాలు సంక్షేమం కార్మిక సంఘాలపై తీవ్రమైన దాడి చేస్తున్నారని అన్నారు. కనీస వేతనం అమలు చేసి చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కేసుపాక నరిసింహారావు, అశోక్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## తునికాకు ఫ్రూనింగ్ పనులు సకాలంలో చేపట్టాలి

**- 50 ఆకుల కట్టకు రూ.6 ఇవ్వాలి**



అశ్వారావుపేట రూరల్, మార్చి 4 ప్రభాతవార్త:

తునికాకు ఫ్రూనింగ్ పనులు సకాలంలో చేపట్టి తునికాకు 50 ఆకుల కట్టకు రూ.6ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు ఎల్లయ్య డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో తునికాకు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిర్వహించిన సమావేశంలో ఎల్లయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని అటవీ ప్రాంతాల అంతటా తునికాకు సేకరణ చర్యలు ప్రభుత్వం చేపట్టాలని, తునికాకు యూనిట్‌లను వేలంపాటలు నిర్వహించాలని, 50 ఆకుల కట్టకు రూ.6 ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న బోనస్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పనిప్రదేశంలో ప్రమాదం జరిగితే రూ.25లక్షల నష్టపరిహారం చెల్లించాలని కోరారు. అదే విధంగా సయ్యద్ సలీమ్ మాట్లాడుతూ వేసవిలో రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతంలో ఏ పని దొరకని సమయంలో తునికాకు సేకరణ పనులను చేపట్టడం ద్వారా ఆదివాసీలకు ఇతర పేదలకు ఉపాధి కల్పించడానికి మంచి అవకాశం ఉందని అన్నారు. దీనికోసం ప్రభుత్వంకు ప్రత్యేకంగా పెట్టుబడి కూడా అవసరం ఉండదని అన్నారు. తునికాకు యూనిట్‌లు వేలంపాట నిర్వహించి మోడం నరికించే పనులు చేపడితే ఉత్పత్తి వస్తుందని, ఆకు వేపుగా పెరుగుతుందని అన్నారు. ఇందుకు ప్రభుత్వం కృషిచేసి ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి ఉపాధికి బిడి పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, దానికి అనుబంధంగా గోదాములు నిర్మించాలని కోరారు. సహజమైన ఆదాయ వనరు అయిన తునికాకు సేకరణ వేసవిలో పేదలకు, ఆదివాసీలకు ఉపాధి కలుగుతుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం అనిచెప్పుకునే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే తునికాకు సేకరణపై దృష్టిసారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గద్ద సూర్యకుమారి, షేక్ రసూల్‌బీ తదితరులు పాల్గొన్నారు.




## మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె

దమ్మపేట, మార్చి 4 ప్రభాతవార్త:



అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ మంగళవారం మండలంలో పర్యటించి పలువురిని పరామర్శించారు. మండలంలోని అంకంపాలెం గ్రామంలో పెరాలసిస్‌తో బాధపడుతున్న పెనుబల్లి నానారావును పరామర్శించిన జారె మెరుగైన వైద్యం అందించేందుకు కృషిచేసి ఫిజియోథెరపీ అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం జారె అశ్వారావుపేట మండలంలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ఆశ్రమ పాఠశాలల్లో

**- కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమం**

అశ్వారావుపేట టౌన్, మార్చి 4 ప్రభాతవార్త:



మండలంలోని గిరిజన గురుకుల ఆశ్రమ పాఠశాలల్లోని 8,9,10 తరగతుల విద్యార్థులకు ఐటిడిఎ పిఓ ఆదేశాల మేరకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో టెన్త్ తరువాత ఏమి చదవాలి, ఎలా చదవాలి అనే దానిపై, టెన్త్ తరువాత అవగాహన లేకుండా ఆపివేస్తున్నారని అలా వారి చదువులు మధ్యలోనే ఆపివేయకుండా గిరిజన విద్యార్థులు ఉన్నత చదువులు కొనసాగించేలా, భవిష్యత్ మార్గదర్శకాలను ఎంచుకునే విధంగా ప్రతిష్ఠాత్మకమైన ఈ కార్యక్రమాన్ని మండల పరిధిలోని సున్నంబట్టి, పెదవాగు ప్రాజెక్టు, అనంతారం, కావిడగుండ్ల, అశ్వారావుపేట పాఠశాలల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, తహశీల్దార్ కృష్ణప్రసాద్, ఎంపిడిఓ రవీంద్ర, సిఐ కరుణాకర్, యునియన్ బ్యాంక్ మేనేజర్, వినాయకపురం పిహెచ్‌సి వైద్యులు తదితరులు హాజరై తమ అమూల్యమైన సలహాలను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమం దమ్మపేట ఎటిడిఓ చంద్రమోహన్ పర్యవేక్షణలో జరగ్గా దాదాపు 423 మంది విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా భక్తాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం

దమ్మపేట, మార్చి 4 ప్రభాతవార్త:



మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయ 5వ వార్షికోత్సవ వేడుక మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో మంగళవాయిద్యాలతో మంగళతోరణాలు, గణపతిపూజ, పుణ్యాహావచనం, స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు, ఏకాదశ మన్యుసూక్త అభిషేకాలు, సహస్ర నామార్చనలు నిర్వహించారు. అదే విధంగా శ్రీ సువర్చల సమేత భక్తాంజనేయ స్వామి వార్ల శాంతికల్యాణ మహోత్సవంను భక్తిశ్రద్ధలతో జరిపారు. అనంతరం భక్తులకు అన్నసంతర్పణ నిర్వహించగా పలువురు భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

# వేసవి దృష్ట్యా అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు తీసుకోవాలి: అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

## ఉపాధిహామీ కూలీల పని ప్రదేశాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్





*వైరా, ఫిబ్రవరి05,ప్రభాతవార్త:*
వేసవిలో వడగాలునపల పట్ల అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ ఉపాధిహామీ కార్మికులకు సూచించారు. మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, వైరా మండలం స్నానాల లక్ష్మీపురంలో ఉపాధిహామీ కూలీలను కలిసి ముచ్చటించారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుతున్న సేవలు, ప్రభుత్వ పాఠశాలల్లో వస్తున్న మార్పులు, తదితర అంశాలపై అదనపు కలెక్టర్ వివరించారు. ఎండ తీవ్రత పెరుగుతున్న నేపద్యంలో జాగ్రత్తగా ఉండాలని సూచనలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎండల తీవ్రత పెరుగుతున్న నేపద్యంలో ఉపాధిహామీ పనివేళలో మార్పులు చేయాలని అదను కలెక్టర్ అధికారులకు సూచించారు. ఉపాధిహామీ పని ప్రదేశాల వద్ద అవసరమైన మేర ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో పెట్టుకోవాలని సూచించారు. ఉపాధిహామీ పని ప్రదేశాల మధ్య చల్లని త్రాగునీరు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. వడగాల్పుల వలన వచ్చే ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. వేసవి కాలంలో ప్రతిరోజు నీరు త్రాగడం, గొడుగు తీసుకొని బయటికి రావడం, వేడి గాల్పులు వచ్చే సమయంలో ఇంట్లో ఉండటం వంటి వివిధ అంశాలను పాటించాలని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ళ నమూనాను పరిశీలించిన ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

*వైరా, ఫిబ్రవరి05,ప్రభాతవార్త:*
వైరా మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం నందు నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ళ నమూనా ఇంటిని ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ మంగళవారం పరిశీలించారు. ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవారికి ఇళ్ళు ఇవ్వాలని సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని, దాంట్లో భాగంగా స్థానిక ఎమ్మార్వో ఆఫీసులో ఇందిరమ్మ ఇళ్ళ నమూనాని నిర్మిస్తే ప్రజలు దానిని చూసి అదేవిధంగా ఉంటదని సందర్శనార్థం దీనిని



నిర్మించడం జరిగిందని, ప్రతిఒక్కరూ ఈ నమూనాని పరిశీలించుకొని ఎవరైతే లబ్దిదారులు ఉంటారరో వారు ఈ విధంగా ఇళ్ల కట్టుకోవాలని దానికి రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యేగా మీ పక్షాన ఉండి ప్రతి పేదవాడు కలను సహకారం చేసేవిధంగా ఈ ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకటనర్సి రెడ్డి, మాజీ మార్క్‌ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు, బోళ్ళ గంగారావు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రేస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, శీలం చంద్రశేఖర్‌రెడ్డి, వీరంశెట్టి సీతారాములు, నర్వనేని అశోక్, ఆది ఆనందరావు, కర్నాటి హనుమంతరావు, గద్దె మల్లికార్జున్, తేళ్లూరి వీరయ్య, నాగనబోయిన కృష్ణ, యంగల కృష్ణ, లక్ష్మణ్‌నాయక్, వేల్పుల భరత్, కంభంపాటి సత్యనారాయణ, కట్ల సాయి తదితరులు పాల్గొన్నారు.

# కారేపల్లి లో బంజారా నాయకులు రాస్తారోకో

**విగ్రహాలు తొలగించిన వ్యక్తులను శిక్షించాలి**

**ఫోటో దిమ్మెను తొలగించడం బాధాకరం..**

**యధా స్థానంలో సీత్ల భవానిలు ఏర్పాటు**





*కారేపల్లి, మార్చి 04 ప్రభాతవార్త*
ఎంతో పవిత్రంగా పూజించే మా కులదేవతలను తొలగించడమే కాకుండా మా ఆరాధ్య దైవం సేవాలాల్ చిత్రపటాన్ని అవమానించారని నిరసన తెలుపుతూ కారేపల్లి బస్టాండ్ సెంటర్లోబంజారా నాయకులు మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బంజారా గిరిజన సంఘం నాయకులు గిరిజన లంబాడీల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ ఫోటో దిమ్మెతో పాటు గత ఎనిమిది సంవత్సరాలుగా సీతలా భవానిలను పూజిస్తుండగా వాటిని తొలగించడం బాధాకరమన్నారు. లంబాడీల గిరిజన సంఘం, స్థానిక బంజారా నాయకులకు ఎలాంటి సమాచారం లేకుండా విగ్రహాలను తొలగించిన దోషులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇటీవల మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ సమీపంలో ప్రభుత్వ స్థలంలో సేవాలాల్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం జరిగిందన్నారు. వేడుకల నిర్వహణలో భాగంగా సేవాలాల్ చిత్రపటం కొరకు గద్దెను ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. గత ఎనిమిది సంవత్సరాల నుండి అదే ప్రభుత్వ స్థలంలో గిరిజనుల ఏడుగురు దేవతలైన సీతాల భవనిలను ఏర్పాటు చేసుకొని ప్రతి సంవత్సరం ఘనంగా పూజలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఘటనపై లంబాడీల సంఘం నాయకులు తీవ్రంగా ఖండిస్తూ విగ్రహాలు తొలగించిన దోషులపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వచ్చే మంగళవారం అదే ప్రదేశంలో పూజలు నిర్వహించి దేవతలను ఏర్పాటు చేస్తామని నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు ఆంగోత్ రవి నాయక్ (ఠాగూర్), మంగ్తా సేవాలాల్, కిషన్ నాయక్, సుశీలబాయి, అనితబాయి, లక్ష్మీబాయి, రాంమ్మూర్తి నాయక్, హీరాలాల్ నాయక్, భీముడు నాయక్, వీరన్న నాయక్, వినోద్ నాయక్, బిచ్చ నాయక్, గోపాల్ నాయక్, బాలాజీ నాయక్, ప్రతాప్ సింగ్, కుమార్ నాయక్, హర్ష నాయక్, ధోనీ నాయక్, రాజేష్, రాజ్ కుమార్, కళ్యాణ్ నాయక్, శంకర్ నాయక్, రత్న నాయక్, నాగులు, బన్సీలాల్, వీరు నాయక్, రమేష్ నాయక్, రాంజీ నాయక్, మత్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం

*నడిగూడెం, మార్చి 4, ప్రభాతవార్త:*
నేటి నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. మండల కేంద్రమైన నడిగూడెంలో రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో 203 మంది విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 207 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు పరీక్ష జరుగుతుందని చీఫ్ సూపర్ ఇంటెండెంట్ లు చింతలపాటి వాణి, శ్రీధర్ తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144వ సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించమని వాచీలు విద్యార్థులు పెట్టుకొని రావద్దని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు మంచినీరు విద్యుత్తు మరుగుదొడ్ల సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. విద్యార్థులు హాల్ టికెట్స్ తప్పనిసరిగా తీసుకొని పరీక్షకు హాజరు కావాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి గావించినట్లు తెలిపారు. పరీక్షలు సీసీ కెమెరాలు నడుమ నిఘా నీడలో జరుగుతాయి అన్నారు. ఇన్విజిలేటర్లకు పరీక్షల నిర్వహణకు సంబంధించి సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని ఆదేశించామన్నారు. నేడు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరము తెలుగు పరీక్ష నిర్వహించేందుకు ఏర్పాట్లు అన్ని సిద్ధం చేశామన్నారు. తాసిల్దార్ సరిత మండల కేంద్రంలోని రెండు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి ఎంతమంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారు




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# పరీక్ష ఫ్యాడ్స్ మెటీరియల్ పంపిణీ



*వైరా, ఫిబ్రవరి05,ప్రభాతవార్త:*
వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వైరా మండలం గొల్లపూడి జిల్లా పరిషత్ హైస్కూల్‌కు పదో తరగతి చదువుతున్న విద్యార్ధిని, విద్యార్ధులకు లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సూర్యాపేట రీజనల్ చైర్మన్ గుడిపూరి వెంకటేశ్వరరావు సహకారంతో 15 మంది పిల్లలకు పదో క్లాస్ ఎగ్జామ్స్ మెటీరియల్ ప్యాడ్స్‌ను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పదో క్లాస్ విద్యార్ధిని, విద్యార్ధులు 10/10 మార్కులు సాధించి పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని పరీక్షల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు. గొల్లపూడి ప్రాథమిక పాఠశాలకు గతంలో కూడా వాటర్ కోసం బోర్‌ను పర్మినెంట్ ప్రాజెక్ట్‌గా అందించామని అనేక మౌళిక సదుపాయాలు కూడా ఈ పాఠశాలకు సమకూర్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి మరికంటి రాంగోపాల్, లయన్స్ జిల్లా కమిటీ సభ్యులు వై.బుచ్చిరామారావు, సభ్యులు చెరుకూరు శ్రీనివాసరావు, నల్లమోతు లక్ష్మీనారాయణ, హైస్కూల్ హెడ్‌మాస్టర్ కె.విజయబాబు, ఉపాధ్యాయులు బి.శైలజ, వి.కృష్ణారావు, ఏఎం.శ్రీదేవి, పి.వద్మావతి, ఎన్‌డి గౌస్ పాల్గొన్నారు.

**జూనియర్ కళాశా లలో నేడు ఇంటర్ పరీక్షలు ప్రారంభం**

## పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి

*కారేపల్లి మార్చి 4 ప్రభాతవార్త*
ఇంటర్ పరీక్షలు బుధవారం ప్రారంభం కానున్నాయి. కారేపల్లి లో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆదర్శ పాఠశాలల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. విద్యార్థులకు త్రాగునీరు వైద్యం ఇతర సదుపాయాలను సమకూర్చారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల కారేపల్లి 43016 సెంటర్ నందు ప్రథమ సంవత్సరం విద్యార్థులు 251 ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 221 మంది పరీక్షలు రాస్తున్నారు అదేవిధంగా ఆదర్శ పాఠశాల యందు మొదటి సంవత్సరం 211 ద్వితీయ సంవత్సరం202 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు.ఇంటర్మీడియట్ బోర్డు అధికారి మరియు సెక్రటరీ ఆదేశాల మేరకు సెంటర్ నందు అన్ని వసతులు విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించారు. ఇన్విజిలేటర్స్ కు ప్రత్యేక శిక్షణ ఇవ్వగా ది.శీ లీ. వని దీత.వీ కృష్ణ కీర్తి ఇతర అధ్యాపకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభాల మంజూరు

*కారేపల్లి, మార్చి4 ప్రభాతవార్త*
మ్తండల పరిధిలో ని చీమలపాడు గ్రామం లో అంతర్గత రహదారుల్లో విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి సమస్యను తీసుకొని వెళ్లారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే విద్యుత్ సౌకర్యం కోసం నిధులు మంజూరు చేశారు. ఈ క్రమంలో మంగళవారం చీమలపాడు గ్రామం లోని అంతర్గత వీధులలో విద్యుత్ సౌకర్యం కోసం పది స్తంభాలను ఏర్పాటు చేసినట్లు స్థానిక నాయకుడు మాలోత్ బావ సింగ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బావ్ సింగ్ మాట్లాడుతూ విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్లడంతో ప్రత్యేక నిధులను విద్యుత్ శాఖకు చెల్లించి విద్యుత్ స్తంభాల మంజూరి కోసం కృషి చేశారన్నారు. ప్రజా సమస్యల పట్ల తక్షణమే స్పందించే నైజం ఎమ్మెల్యే సొంతమని కొనియాడారు. భవిష్యత్తులో సైతం చీమలపాడు గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే కట్టబడి ఉన్నారని పేర్కొన్నారు.

# రైతులకు మెరుగైన, ఉత్తమమైన సేవలు అందించేందుకు చర్యలు

## - కొత్తగూడెం ఎస్ఈ మహేందర్

*కొత్తగూడెం టౌన్, మార్చి 4 - ప్రభాతవార్త:*

రైతులకు మెరుగైన, ఉత్తమమైన సేవలు అందించడంలో భాగంగా విద్యుత్ అధికారులు నేరుగా వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి అక్కడ ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కారించే కార్యక్రమం "విద్యుత్ అధికారుల పొలం బాట" అని భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్, సూపెరింటెండింగ్ ఇంజనీర్ జి.మహెందర్ స్పష్టం చేశారు. సర్కిల్ పరిధిలో ఇప్పటి వరకు 137 పొలంబాట కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఇందులో 1396 వంగిన స్థంబాలు, 1047 లూజ్ లైన్లు, 874 మధ్య స్థంబాలు ఏర్పాటు చేశామని చెప్పారు. ట్రాన్స్ ఫార్మర్ల ఫేల్యూర్లు కాకుండా సరిగ్గా ఎర్తింగ్ ఉండేటట్లు ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. మోటార్లకు కెపాసిటర్లు పెట్టుకోవాలని రైతులకు అవగాహనా కల్పిస్తున్నామని, కెపాసిటర్లు అమర్చడం ద్వారా మోటార్లు మరింత కాలం మన్నికగా ఉండేందుకు దోహద పడుతాయన్నారు. లోవోల్టేజ్ సమస్య ఉండదన్నారు. ఆటో స్టార్టర్లు కూడా తొలగించాలని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు.అలాగే జీరో విద్యుత్ ప్రమాదాల లక్ష్యంగా సర్కిల్ లోని డి.ఈ. టెక్నికల్ ఆధికారులను సేఫ్టీ అధికారులుగా నియమించామని, రైతులకు విద్యుత్ ప్రమాదాల నివారణకు విస్తృత ప్రచారం కలిపించి చైతన్యం కలిపిస్తున్నారని వివరించారు. రైతులు, వినియోగదారులు ఎట్టి పరిస్థితిల్లో స్వంతంగా విద్యుత్ పనులు చేయకూడదని కోరుతున్నామన్నారు. ఇందులో తక్కువ ఎత్తులో ఉన్న150 ట్రాన్స్ ఫార్మర్ల గద్దెల ఎత్తు పెంచామన్నారు. ప్రమాద భరితంగా ఉన్న డబల్ ఫీడింగ్ లో లెవెల్ లైన్క్రాస్సింగ్స్ లను తనిఖీలు చేపట్టి వాటిని సరిచేస్తున్నామని, ఇందులో భాగంగా ఇప్పటి వరకు 373 డబల్ ఫీడింగ్ లో లెవెల్ లైన్క్రాస్సింగ్స్లను మార్చామని తెలిపారు. హార్వెస్టర్ల వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రదేశాలతో పాటు ఎక్కడైతే లైన్లు తక్కువ ఎత్తులో ఉన్న వాటి స్థానాలలో 9.1 మీటర్ స్తంభాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. తద్వారా ఎత్తు పెరిగి ప్రమాదాలను నివారించగలుతామని చెప్పారు. రైతులకు మరింత మెరుగైన నాణ్యమైన సేవలు అందించడానికి సంస్థ కట్టుబడి ఉన్నదని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన 1912 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేయాలని కోరుతున్నామన్నారు. ఎల్లప్పుడూ రైతులకు అత్యుత్తమ సేవలు అందించడానికి కంకణ బద్ధులై పనిచేస్తున్నామని తెలిపారు.

# లైన్ మాన్ దినోత్సవ వేడుకలు

*సారపాక ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహడ్ మండలం తాళ్ల గోమ్మూరు సబ్స్టేషన్లో లైన్మెన్ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీవన్ కుమార్ భద్రాచలం డిఈ, ఏడిఈ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అత్యవసర పరిస్థితిలలో విద్యుత్ సరఫరా చేసేందుకు లైన్ మాన్ క్షేత్రస్థాయిలో పనిచేసే యుద్ధ వీరుల ఆన్ మ్యాన్డ్ ఆర్టిషన్ జెఎల్ఎం, ఏఎల్ఎం, ఎల్ఏం, ఎస్ఎల్ఐ, ఎఫ్ఎం ప్రతి ఒక్కరిని ప్రశంసించారు.ప్రమాదం జరగకుండా పనులుచేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచన చేశారు.అవార్డు ఇస్తూ ఎంక్రేజ్ చేశారు. ఉన్నతాధికారులు క్రింద స్థాయిలో పని చేస్తున్న వారి భద్రతే సంస్థ కి ముఖ్యమని పేర్కొన్నారు. అందరు పాటించి, సీఎండీ ఏంతో సహకారాన్ని అందించుతున్నారని,లైన్ మాన్ దివాస్ కార్యక్రమం చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం డిఈ జీవన్ కుమార్, ఏడిఈ వేణు, ఏఈ ఉపేందర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్ధపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వ్చ ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్త్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ,

# చలివేంద్రాలు ఏర్పాటు చేయండి: జలాల్

*కొత్తగూడెం టౌన్, మార్చి 4 - ప్రభాతవార్త:*



సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో ఓల్డ్ డిపో ఏరియా, రైల్వే స్టేషన్ సెంటర్, బస్టాండ్ సెంటర్, పోస్ట్ ఆఫీస్ ఏరియా, ఎస్పీ కార్యాలయం సెంటర్, రామవరం, ప్రభుత్వ ఆసుపత్రి ఏరియాతో పాటు పలు ప్రధాన సెంటర్లలో తక్షణమే చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. వేసవికాలం ప్రారంభం కావడంతో రాష్ట్రంలోనే కొత్తగూడెంలో విపరీతమైన ఎండలు ఉండే విషయం అందరికీ తెలిసినదే. ఇప్పటికే ఎండ తీవ్రత విపరీతంగా పెరిగిపోయింది సుదూర ప్రాంతాల నుండి జిల్లా కేంద్రానికి వచ్చే వారి కోసం ఉచితంగా నీటి సౌకర్యం అందించాల్సిన బాధ్యత అవసరం మున్సిపాలిటీ అధికారులకు ఉందని ఆయన అన్నారు. తక్షణమే జనం రద్దీగా ఉండే అన్ని ప్రాంతాలలో చలివేంద్రాలు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన నేడు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

# సింగరేణి శైలో బంకర్ డ్యామేజీ బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

## - కేంద్రవిజిలెన్స్ తో విచారణ జరిపించాలి

## - విలేకరులతో బీజేపీ నేతలు డిమాండ్

*సత్తుపల్లి మార్చి 4 ప్రభాతవార్త :*



సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామం శైలో బంకర్ సమీపంలో 110 కోట్ల రూపాయలతో నిర్మించిన సిహెచ్ పి( కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ ) నిర్మాణంలో జరిగిన అవినీతి అక్రమాలు కేంద్ర విజిలెన్స్ తో విచారణ జరిపించాలని సత్తుపల్లి నియోజకవర్గ బిజెపి నేతలు డిమాండ్ చేస్తున్నారు. కోట్లాది రూపాయలు నిధులు తో నిర్మించిన సిహెచ్పి రెండేళ్ల కాలంలోనే బీటలు వారి దెబ్బతిందని పూర్తిగా నాసిరకం మెటీరియల్ తో వాటం వల్లే దెబ్బతిన్న దని ప్రైవేట్ కంపెనీ వారిపై బాధ్యతలు పెట్టి ఇంజనీరింగ్ అధికారులు లేకపోవడం ఈ తప్పిదాలు జరిగాయని కేంద్ర విజిలెన్స్ శాఖ ద్వారా సమగ్ర విచారణ జరిపితే నిజా నిజాలు బయటపడతాయని కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల బీజేపీ ఇన్చార్జి పొంగులేటి సుధాకర్ రెడ్డి కేంద్ర హోం శాఖ మాత్యులు అమిషా దృష్టికి ఇటీవల లిఖితపూర్వకంగా తీసుకెళ్లడం జరిగిందని బిజెపి నేతలు పేర్కొన్నారు . కోట్లాది రూపాయలతో నిర్మించిన సైలోబంకర్ డ్యామేజీకి నిర్లక్షియం గా వ్యవహరించిన బాధ్యులు ఎవరు సింగరేణి యాజమాన్యం ఈ సంఘటన జరిగి ఏడాది కాలం దాటినప్పటికీ ఇంతవరకు ఎవరి మీద చర్యలుతీసుకున్న దాఖలాలు లేకపోవడంతో పార్టీ నేతలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. శైలు బంకర్ నేషనల్ హైవే పక్కనే మరియు గ్రామ సమీపంలో నిర్మించడానికి ఎవరు అనుమతులు ఇచ్చారని నాయకులు డిమాండ్ చేశారు. శైలో బంకరు డ్యామేజీ వల్ల దుమ్ము దూళి రావడంతో ప్రజలు తీవ్ర అనారోగ్యం గురై ప్రాణాలకు నష్టం వాటిల్లుతుంటే సింగరేణి యజమాని ఈ విషయాన్ని పూర్తిగా నిర్లక్షియం చేయటం ఆందోళనకరమైన విషయం అని పార్టీ నేతలు ఆరోపించారు. శైలు బంకర్ మూలంగా కిష్టారం గ్రామ సమీప అంబేద్కర్ కాలనీ బీసీ కాలనీ ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వారికి పునరావాస సౌకర్యం కల్పించాలని సింగరేణి యాజమాన్యాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరు రామలింగేశ్వర రావు బిజెపి సత్తుపల్లి నియోజకవర్గ కన్వీనర్ భాస్కర్ ని ఈరం రాజు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇవి రమేష్ పార్టీ కౌన్సిల్ సభ్యులు మట్ట ప్రసాదు జిల్లా కార్యదర్శి సుదర్శన్ మిశ్రా నాయుడు రాఘవరావు జిల్లా అధికార ప్రతినిధి పి మధుసూదన్ రావు మండల పార్టీ అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాసులు పట్టణ అధ్యక్షులు బానోతు విజయ్ నాగ స్వామి రాంబాబు నరసింహారావు ప్రభాకర్ రెడ్డి చీకటి వాసంతరావు తదితరులు పాల్గొన్నారు.



యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరింపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.




# పాదయాత్రగా మేడూరు శ్రీ ఆభయాంజనేయస్వామి గుడికి పుల్లయ్య బంజర్ వాసులు

*కల్లూరు, మార్చి 04, ప్రభాతవార్త*



కల్లూరు మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ గ్రామం నుండి కాలి నడకన ఎన్టీఆర్ జిల్లా మేడూరు శ్రీ ఆంజనేయస్వామి దేవాలయానికి మహిళలు, పురుషులు కలిసి 75 మంది తెల్లవారుఝామున గం. 5.00ల నుండి పాదయాత్ర ప్రారంభించారు. మార్గమధ్యలో కల్లూరు మండలం లింగాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనుగు సత్యంబాబు, ఇందిరా దంపతులు ఆ భక్తులకు, తన స్వగ్రామానికి తీసుకువెళ్ళి అల్పాహారం అందజేశారు. ఈ సందర్భంగా వారు అల్పాహారం సేకరించి మీకు శ్రీరాముని కృఫా కటాక్షాలు కలగాలని ఆ దంపతులను దీవించారు. ఈ కార్యక్రమంలో లింగాల గ్రామ పెద్దలు దేవరపల్లి నాగమణి, శ్రీనివాసరావు దంపతులు, గ్రామపంచాయితీ మాజీ ఉప సర్పంచ్ రమాదేవి దంపతులు, కల్లూరు మండల నాయకులు లక్కినేని కృష్ణ, పెద్దబోయిన శ్రీనివాసరావు, కాశ్మీర మహా క్షేత్రం ఆలయ కమిటి చైర్మన్ మాడిశెట్టి వెంకటేష్, తోట సుబ్బారావు, రాజబోయిన శ్రీనివాసరావు, పసుపులేటి శ్రీనివాసరావు, కంభంపాటి పుల్లాచారి, పుల్లయ్య బంజర్ భజన మండలి అధ్యక్షులు బుర్రి వెంకట రామారావు, కృష్ణమాచారి, మంగపతి, ఆచారి శ్రీను, వెంకటేశ్వరరావు, కాకితపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# చలి వేంద్రం ప్రారంభించిన ఎంపిడిఓ

*పెనుబల్లి, మార్చి 04, ప్రభాతవార్త*



మండల పరిధిలోని వియం. బంజర్ బస్టాండ్ నందు గ్రామ పంచాయితీ వివిఎం. బంజర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం ఎంపిడిఓ అన్నపూర్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ ఉపేంద్రయ్య, గ్రామ పంచాయితీ సెక్రటరీ శిరీష, వంగా చంద్రశేఖర్, మిట్టపల్లి కిరణ్కుమార్, మేకతొట్టి కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

# బౌద్దుల పై జరుగుతున్న చర్యలు అప్రజాస్వామికం

## -బౌద్ద బిక్షువులు సద్దారక్కిత, ప్రజ్ఞానంద

*నేలకొండపల్లి, మార్చి 4 ప్రభాతవార్త:*

దేశ వ్యాప్తంగా బౌద్దుల పై రాజ్యాంగానికి విరుద్దంగా జరుగుతున్న చర్యలు అప్రజాస్వామికమని బౌద్ద భిక్షు సద్దారక్కిత, భిక్షు ప్రజ్ఞానంద వెల్లడించారు. ఈ అక్రమ చర్యలను వారు తీవ్రంగా ఖండించారు. మంగళవారం నేలకొండపల్లి వద్ద గల దక్షిణ భారతదేశంలోనే అతి పెద్దదైన బౌద్దస్తూపంను వారు సందర్శించి ప్రార్దనలు చేసారు. ఈ సందర్బంగా స్దానిక విలేకరులతో వారు మాట్లాడుతూ బీహర్ రాష్ట్రం లోని బుద్దగయలో ఉన్న ప్రాచీన బౌద్దస్థూపం మహబోధి మహవిహర ప్రపంచంలోని బౌద్దులకు పవిత్ర పుణ్యక్షేత్రమని వారు చెప్పారు. 1949లో రూపొందించబడిన బీహర్ టెంపుల్ మేనేజ్‌మెంట్



యాక్ట్ బి.టి 1949 యాక్టు ప్రకారం ఈ విహారాన్ని నిర్వహించేందుకు హిందూ, బౌద్ద ప్రతినిధులతో కూడిన కమిటి ఏర్పాటు చేయబడిందని వారు చెప్పారు. ఇటీవల బౌద్ద సమాజం నుండి ఈ చట్టాన్ని రద్దు చేసి మహబోధి మహవిహర నిర్వహణను పూర్తిగా బౌద్ద బిక్షువులతో కూడిన కమిటికి అప్పగించాలనే డిమాండ్ వినిపిస్తున్నాయని వారు చెప్పారు. ప్రస్తుత కమిటిలో ఉన్న బ్రాహ్మణులను తొలగించి బౌద్దక్షేత్రంలో జరుగుతున్న బ్రాహ్మణ పూజారుల క్రతువులను నిషేధించాలనే అభ్యర్ ్ధనలు వినిపిస్తున్నాయని వారు చెప్పారు. దేశం లోని ప్రాచీన బౌద్ద కట్టడాలను పరిరక్షించి, ఆధాత్మిక కేంద్రాలుగా అభివృద్ది చేయాలని, నిర్వహణలో స్దానిక బౌద్దులను భాగస్వామ్యులను చేయాలని బౌద్దసమాజం డిమాండ్ చేస్తోందని వారు చెప్పారు. ఈ చర్యలు బౌద్ద సాంప్రదాయాలను పరిరక్షించడంలో, బౌద్ద బిక్షువుల ఆధ్యాత్మిక అవసరాలను తీర్చడంలో సహయ పడతాయని వారు చెప్పారు. ఈ డిమాండ్‌లు బౌద్ద సమాజంలో పెరుగుతున్న చైతన్యాన్ని సూచిస్తున్నాయని వారు చెప్పారు. ఈ అభ్యర్దనలను ప్రభుత్వం పరిగణలోకి తీసుకుని బౌద్దక్షేత్రాల నిర్వహణలో మార్పులు చేయడం ద్వారా బౌద్ద సాంప్రదాయాల పరిరక్షణకు కృషి చేసినట్లు అవుతుందని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు బౌద్ద బిక్షువులు, స్దానికులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత సాధిస్తాం



*నేలకొండపల్లి, మార్చి 4 ప్రభాతవార్త:*

మాదిగ అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దతను సాధించి తీరుతామని ఎమ్మెస్పీ జాతీయ నాయకుడు వంగూరిఆనందరావు వెల్లడించారు. మంగళవారం గువ్వలగూడెం గ్రామం నందు ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా అమరవీరుల చిత్రపటాలకు ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటి అధ్యక్షుడు మాదాసి వెంకన్న, నాయకులు వంగూరి ఉపేందర్, గంగాధర్, సిరిపురపు బొందయ్య, బోయిన కృష్ణ, వంగూరి బంగారు, వంగూరి వీరబాబు, కొలికపొంగు శశి, కొలికపొంగు శ్రీనాథ్, నాగరాజు, చుక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం సీనియర్ నాయకురాలు కమలమ్మ మృతి

*నేలకొండపల్లి, మార్చి 4 ప్రభాతవార్త:*

మూటాపురం గ్రామంకు చెందిన ఐద్వా నాయకురాలు, సిపిఎం పార్టీ సీనియర్ నాయకురాలు చావా కమలమ్మ (95) సోమవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. మృతురాలుకు నలుగురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ఈ మృతి సమాచారం తెల్సిన వెంటనే మంగళవారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ కమిటి సభ్యుడు పోతినేని సుదర్శన్‌రావు, ఐద్వా రాష్ట్ర నాయకురాలు బుగ్గవీటి సరళ, సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు, పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ మృతురాలు కమలమ్మ భౌతికకాయంను సందర్శించి ఎర్రజండా కప్పి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు వారు తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి బండి పద్మ, సిపిఎం పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి మేడిపల్లి గోపాలరావు, సిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, కూసుమంచి మండల సిపిఎం కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, నేలకొండపల్లి



మండల సిపిఎం నాయకులు ఏటుకూరి రామారావు, రచ్చ నర్సింహరావు, ఏలూరి రంగారావు, రాసాల కనకయ్య, బెల్లం లక్ష్మీ, ఇంటూరి అశోక్, గుగులోత్ వీరునాయక్, సిపిఎం గ్రామశాఖ కార్యదర్శి ఏలూరి రామారావు, నాయకులు తాళ్ళూరి శ్రీనివాసరావు, గుగులోత్ రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.50 వేలు ఆర్థిక సాయం



*పాల్వంచ, మార్చి 4 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం మున్సిపాలిటీ రామవరం ప్రాంతానికి చెందిన ఎండీ సబియానవాజ్ కళ్యాణ్ దంపతుల నాలుగు సంవత్సరముల వయస్సు ఉన్న చిన్న పాప వేడి నీళ్లలో పడి పాప వెనుక భాగం 60 శాతం పైన ఉడికిపోయింది. కొత్తగూడెం హాస్పటల్లో చూపించగా ఇక్కడ కుదరదు ఖమ్మం తీసుకువెళ్లగలరు అని చెప్పారు. అక్కడ సమంత హాస్పటల్‌లో జాయిన్ చేయగా చాలా ఖరీదైన ఇంజక్షన్స్ మెడిసిన్స్ అవసరం పడతాయి, సుమారుగా లక్షన్నర పైన ఖర్చు అవుతాయని తెలియజేశారు. వీరికి ఆరోగ్యశ్రీ కార్డు కూడా లేదు. పాపా వాళ్ళ నాన్న ఆటో డ్రైవర్. ఈ విషయం తెలుసుకున్న జివిస్ కన్వెన్షన్ హాల్, వర్తక సంఘం కన్వీనర్, చలవాది ట్రస్ట్ అధినేత చలవాది ప్రకాష్ తెలియజేశారు. చెప్పినట్లుగా 50 వేల రూపాయలు పాప వైద్యం నిమిత్తం అందజేశారు. ఈ సందర్భంగా చలవాది ప్రకాష్ మాట్లాడుతూ, ఇలాంటి సమాజ సేవ నిమిత్తం చిన్నపిల్ల వాళ్లు కూడా ముందుకు వస్తున్నారు ఇందుకు ఉదాహరణగా ఐదు సంవత్సరాల చక్రి అనే చిన్న బాబు అతని కిట్టి బ్యాంకులో దాచుకున్న 25,600 రూపాయలు ఈ పాప వైద్యం నిమిత్తం ఇవ్వడం చాలా సంతోషకరమైన విషయం. ఈ కార్యక్రమంలో చలవాది ప్రకాష్ దంపతులు, వారి మిత్రబృందం, దారం శ్రీనివాసరావు, బచ్చు మూర్తి, కొండ్లె శ్రీనివాస్, కొత్తగుండ్ల కుటుంబరావు, పసుమర్తి రాము, వసుంధర రాము నరిగే రవీందర్, గణేష్ సాయి ఫంక్షన్ హాల్ సిబ్బంది ఇందు, సుమ, పద్మ పాల్గొన్నారు

# ఎమ్మెల్సీగా శ్రీపాల్‌రెడ్డి విజయం పట్ల పీఆర్టీయు హర్షం

*కామేపల్లి, మార్చి 4 ప్రభాతవార్త:*

ఖమ్మం, వరంగల్, నల్గొండ ఎమ్మెల్సీ గా పింగళి శ్రీపాల్‌రెడ్డి విజయం సాధించడంతో కామేపల్లి మండలం కొమ్మినేపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విజయోత్సవ సభను మంగళవారం నిర్వహించారు. ఎమ్మెల్సీ గా పింగళి శ్రీపాల్‌రెడ్డి ఘన విజయం సాధించటం పట్ల పీఆర్టీయు కామేపల్లి మండల శాఖ హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం సగటు ఉపాధ్యాయుని విజయంగా పేర్కొన్నారు. విజయంలో నామినేషన్ వేసిన దగ్గర నుండి ఓటింగ్ వరకు కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్క పీఆర్టీయు రాష్ట్ర, జిల్లా,



మండల బాధ్యులు, సాధారణ కార్యకర్తలు అందరికీ పేరుపేరునా ధన్యవాదములు, కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయ సమస్యలు కేవలం పీఆర్టీయు ద్వారానే పరిష్కారం అవుతాయని నమ్మకం ఉంచిన ఉపాధ్యాయ లోకానికి ధన్యవాదములు తెలిపారు. రాబోయే కాలంలో మరింత పట్టుదలతో ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పి.రాములు, ప్రధాన కార్యదర్శి టి.వెంకన్న, మండల అసోసియేషన్ అధ్యక్షులు మురళీధర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బాలాజీ, జిల్లా కార్యదర్శి హరిప్రసాద్, గౌరవాధ్యక్షులు జైభ, మండల కార్యదర్శులు పవన్, మున్నా, మండల మహిళా కార్యదర్శి మాలిక, కుసుమకుమారి, వనిత, సాంబశివరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



*కామేపల్లి, మార్చి 4 ప్రభాతవార్త:*

కామేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో మండల ప్రజల సౌకర్యార్ధం ఏర్పాటు చేసిన చలివేంద్రంను ఎంపీడీవో జి.రవీందర్, తహాశీల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీవో పి.ప్రభాకర్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చలివేంద్రంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వేసవి దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ సూపరింటెండెంట్ టి.నరేందర్, ఏపీవో అద్దంకి శ్రీరాణి, మండల రెవిన్యూ ఇన్సిపెక్టర్లు సక్రునాయక్, బి.విజయ, పంచాయితీ కార్యదర్శి నర్సింహా, మండల ప్రజా పరిషత్, రెవిన్యూ, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 13న పండితాపురం పశువుల సంత వేలం

*కామేపల్లి, మార్చి 4 ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రంలోనే పేరొందిన కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని పండితాపురం శ్రీకృష్ణప్రసాద్ పశువుల సంత నిర్వహణకు ఈ నెల 13న వేలం పాట నిర్వహించనున్నట్లు గ్రామ ప్రత్యేకాధికారి, ఎంపీడీవో జి.రవీందర్, స్థానిక పంచాయితీ కార్యదర్శి శంకర్ మంగళవారం తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికిగాను చేపట్టే ఈ వేలం సంత ఆవరణంలో జరుగుతుందని వెల్లడించారు. పంచాయితీ పరిధిలోని గిరిజనులు మాత్రమే పాల్గొనేందుకు అర్హులని, ధరావత్ సొమ్ము రూ.30లక్షలు సాల్వెన్సీ కింద రూ.5లక్షలు చెల్లించి పాల్గొనాలని వారు కోరారు.

# విద్యార్థులకు పరీక్షల మెటీరియల్ వితరణ

*బోయినిపల్లి, ప్రభాత వార్త:*

బోయినిపల్లి మండల వెంకట్రావు పల్లె ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి బోర్డు పరీక్షలు రాసే విద్యార్థులకు విశ్రాంత మండల విద్యాధికారి చెన్న మాధవుని రామరాజు పరీక్షల మెటీరియల్ ప్రధానోపాధ్యాయులు తిరుపతి నాయక్ ఆధ్వర్యంలో ఉచితంగా అందజేశారు. విద్యార్థులు తమ పై తాము నమ్మకం పెంచుకొని ఆత్మ విశ్వాసంతో పరీక్షలకు హాజరై ఉత్తీర్ణులు కావాలని రామ రాజు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి, నర్సయ్య, తారక, అరుణ, పద్మ, మంజుల పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాల ద్వారా పెట్రోల్ బంకుల నిర్వహణ

**- మారుమూల గ్రామాలలో ప్రతి ఇంటికి త్రాగునీరు అందాలి..**

**- వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్**



*కొత్తగూడెం కలెక్టరేట్, - ప్రభాతవార్త:*

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయం నుండి జిల్లాలోని ఆర్డీవోలు, జడ్పీ సీఈవో, తాసిల్దార్లు, నీటిపారుదల శాఖ అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు మరియు ఏటీఎంలతో స్వయం సహాయక బృందాల ద్వారా పెట్రోల్ బంకు నిర్వహణ, యు డి ఐ డి సదరం, పెండింగ్ ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు, వేసవి ముందస్తు జాగ్రత్తలు , పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిశీలన మరియు త్రాగునీటి సమస్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ.. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని మరియు వారికి ఆర్థిక భరోసా కల్పించేందుకు బ్యాంకు ద్వారా రుణాలు ఇచ్చి ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తుందన్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో మహిళలు పెట్రోల్ బంకులు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తుందన్నారు. ఈ పెట్రోల్ బంక్ స్థాపన కొరకు జిల్లాలో రహదారి పక్కన 10 కుంటల ప్రభుత్వ స్థలాన్ని గుర్తించవలసిందిగా అధికారులను ఆదేశించారు. సదరం శిబిరాలలో వైకల్య నిర్ధారణ కోసం వచ్చేవారికి అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. రానున్న వేసవి కాలంలో ఎండల తీవ్రత మరియు వడగాలను అధికంగా నమోదు అయ్యే అవకాశం ఉన్నందున త్రాగునీటి ఎద్దడి రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మారుమూల గ్రామాల్లోని ప్రతి ఇంటికి త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, నీటి సరఫరా లో తలెత్తే సమస్యలను త్వరితగతిన పరిష్కరించి అంతరాయం లేకుండా నీటి సరఫరా అందించాలన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు నిర్మించేలా ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. శిధిలావస్థలో ఉన్న పాఠశాలలను గుర్తించి నివేదికలను త్వరితగతిన అందించాలని అధికారులను ఆదేశించారు. శిథిలావస్థలో ఉన్న తరగతి గదులను కూల్చి వేసవి సెలవులు నాటికి పనులు ప్రారంభించి సెలవులు అనంతరం పాఠశాలల ప్రారంభం నాటికి నూతన భవనాలను నిర్మిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలో సీడ్ బ్యాంక్ లను నిర్వహించాలని, విద్యార్థులకు విత్తనాల సేకరణ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఇప్ప,కరక్కాయ ముష్టి, సుబాబులు ఏ పాఠశాలలో అధికంగా విత్తనాలను సేకరిస్తారో వారికి ప్రోత్సాహక బహుమతులు ఉంటాయని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో ధరణి మాడ్యూల్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో పరిశీలించి పెండింగ్ లో లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అన్ని దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని, పెండింగ్ దరఖాస్తులు ఏ కారణం తోటి పరిష్కరించలేదో ఈ సమాచారాన్ని పోర్టల్ లో నమోదు చేయాలని ఆదేశించారు. పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతంగా పూర్తిచేయాలని కలెక్టర్ అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు, కలెక్టర్ విద్యా చందన, జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, ఆర్ ఎం ఓ రమేష్, మిషన్ భగీరథ ఈ ఈ లు నలిని, తిరుమలేష్, డి ఎల్ పి ఓ భద్రాచలం సుధీర్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ షర్ఫుద్దీన్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తల్లాడ ఎంపిడిఓగా ఏ. సురేష్‌బాబు

*తల్లాడ, మార్చి 04, ప్రభాతవార్త*



తల్లాడ ఎంపిడిఓగా ఏ. సురేష్‌బాబును నియమిస్తూ జిల్లా పరిషత్ సీఈఓ దీక్షితా రైనా ఉత్తర్వులు జారీచేశారు. తల్లాడ ఎంపిఓగా విధులు నిర్వహిస్తున్న కొండపల్లి శ్రీదేవి ఖమ్మం రూరల్‌కు బదిలీ కాగా కల్లూరు ఎంపిఓగా పనిచేస్తున్న ఏ. సురేష్‌బాబును తల్లాడ ఎంపిఓగా బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 28న తల్లాడ ఎంపిడిఓగా ఉన్న ఎం. చంద్రమౌళి పదవీ విరమణ చేయడంతో నాలుగు రోజుల అనంతరం కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి దీక్షితా రైనా తల్లాడ ఎంపిఓగా పనిచేస్తున్న ఏ. సురేష్‌బాబును ఎంపిడిఓగా నియమిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. బుధవారం నుండి సురేష్‌బాబు ఎంపిడిఓగా బాధ్యతలు నిర్వర్తించనున్నారు. రాజకీయ చైతన్యం వెల్లివిరిసే తల్లాడ మండలంలో ఎంపిడిఓగా విధులు నిర్వర్తించడం కత్తిమీద సాములాంటిదే. అధికార కాంగ్రెస్ పార్టీలోనే సుపక్షం ఉండటం అధికారులకు తలనొప్పిగా మారిందనే విమర్శలు కూడా వినవస్తున్న నేపథ్యంలో ఎంపిడిఓ సురేష్‌బాబు ముందు అనేక సవాళ్ళు ఎదుర్కోవాల్సి ఉంటుండగా సురేష్‌బాబు విధి నిర్వహణలో మృదుస్వభావిగా ఉంటారనే పేరుంది. ఎంపిడిఓగా ఎంత వరకు రాణిస్తారో వేచి చూడాల్సి ఉంది.

# విద్యార్థినులు ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించుకోవాలి

**ఉల్వనూరు ఏజీహెచ్‌ఎస్‌లో కెరీర్ గైడెన్స్‌పై అవగాహన**

**- పాల్గొన్న ట్రైబల్ వెల్ఫేర్ డీడీ మణెమ్మ**



*పాల్వంచ, మార్చి 4 - ప్రభాతవార్త:*

గిరిజన బాలబాలికలు జీవితంలో అత్యున్నత స్థానంలో నిలవడానికి మనసులో అనుకున్న గోల్ సాధించడానికి ఇప్పటి నుండే ప్రణాళికలు రూపొందించుకొని తాను సాధించి జీవితంలో స్థిరపడ డానికే ప్రేరణ కెరీర్ గైడెన్స్ ద్వారా అవగాహన పెంపొందించుకోవడానికి ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ అన్నారు. మంగళవారం ఉల్వనూరు ఏజిహెచ్‌ఎస్ బాలికల ఆశ్రమ పాఠశాలలో 8, 9, 10 వ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు వివిధ శాఖల అధికారులతో ఏర్పాటుచేసిన కెరీర్ గైడెన్స్ అవగాహన సదస్సులో మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థినిలే కాక 8వ,9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు పదో తరగతి అయిపోయిన తర్వాత భవిష్యత్తులో ఏ రంగం లో స్థిరపడాలని అనుకుంటున్నారో, ఇప్పటి నుండే కెరీర్ గైడెన్స్ పై అవగాహన కల్పించే ఉద్దేశంతో విద్యా ఉద్యోగ సమాచారం పిల్లలందరూ తెలుసుకునే విధంగా పాఠశాలల్లో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇది ఎంతగానో విద్యార్థినీ విద్యార్థులకు ఉపయోగపడుతుందని దీన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు బాలబాలికల్లో అంతర్గతంగా దాగి ఉన్న టాలెంట్ ను గుర్తించి, వారు ఏ రంగంలో స్థిరపడాలని అనుకుంటున్నారో వారికి సలహాలు సూచనలు ఇవ్వాలని, పదవ తరగతి పరీక్షలలో పిల్లలందరూ మంచి గ్రేడులలో పాసయ్యేలా సంబంధిత హెచ్‌ఎం, సబ్జెక్ట్ టీచర్లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రతిరోజు విద్యార్థినిలు పాఠశాలల్లో పెట్టిన చార్టులు చదివి వాటిలోని సారాంశాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసు కోని మనసులో ఒక గోల్ ఏర్పాటు చేసుకొని సామర్థ్యాలను పెంచుకో వాలన్నారు. వివిధ శాఖలలో పని చేసే నిష్ణాతులైన ఉద్యోగస్తులు వారు ఉద్యోగాలు ఎలా పొందారో వాటి సాధకబాదాల గురించి విపులంగా వివరించారని, ప్రతి ఒక్కరూ శ్రద్ధగా విన్నారు కాబట్టి భవిష్యత్తులో మీరు ఏమి కాదల్చుకున్నారో ఇప్పటి నుంచే ప్రణాళికల రూపొందించుకుని ముందుకు పోవాలన్నారు. మీ తల్లిదండ్రులు మీ మీద ఎంతో నమ్మకంతో మీ భవిష్యత్తు బాగుపడాలని కూలి పనులు చేసుకుంటూ మిమ్మల్ని చదివిస్తున్నారని వారి నమ్మకాన్ని వామ్మో చేయకుండా వారి కోరిక నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ డి ఈ మరియు స్పెషల్ ఆఫీసర్ మధుకర్, తాహసిల్దారు వివేక్, ఎంపీడీవో విజయ్ భాస్కర్ రెడ్డి, ఎంఈఓ శ్రీరామమూర్తి, అగ్రికల్చర్ ఆఫీసర్ శంభో శంకర్, మెడికల్ ఆఫీసర్ తేజశ్రీ, డి ఈ ఈ సుధా, ఎస్సై సురేష్ మరియు ఇతర శాఖల సిబ్బంది విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్య శిక్షణ కార్యక్రమాల అమలుకు పక్కా ప్రణాళిక

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ- వేసవిలో విద్యార్థుల కోసం ప్రత్యేక శిక్షణ కోర్సులు ఏర్పాటు**

**-జీవనోపాది, నైపుణ్య సము పార్జన, అవగాహన (సంకల్ప్)**

**-కార్యక్రమంపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్**





*ఖమ్మం, మార్చి 04, ప్రభాత వార్త :*

నైపుణ్య శిక్షణ కార్యక్రమాల అమలుకు పక్కా ప్రణాళిక రూపొందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు.మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఉపాధి అధికారి కార్యాలయం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన స్కిల్ అక్విజిషన్ అండ్ నాలెడ్జ్ అవేర్నెస్ ఫర్ లైవ్లీహుడ్ ప్రమోషన్ (సంకల్ప్) కార్యక్రమంపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.సంకల్ప్ కార్యక్రమ అమలుకు తీసుకోవాల్సి న కార్యాచరణపై అధికారులతో అదనపు కలెక్టర్ చర్చించి, పలు సూచనలు చేశారు. కెరియర్ కౌన్సిల్ సెల్, ప్రతి కళాశాలలో నైపుణ్య శిక్షణ, స్కిల్స్ సెల్, స్కిల్ డెవలప్మెంట్ గురించి సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలో వివిధ శాఖల ద్వారా నైపుణ్య అభివృద్ధి, స్కిల్ డెవలప్మెంట్ క్రింద చేపట్టే కార్యక్రమాలను సమన్వయంతో నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే వివిధ పథకాలను సమన్వయం చేసుకుంటూ శిక్షణ నుంచి చిన్న వ్యాపారం ప్రారంభించే వరకు అవసరమైన సహాయ, సహకారాలను అందించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు.యువతకు ప్రస్తుత ట్రెండ్, డిమాండ్ ప్రకారం అవసరమైన కోర్సులలో శిక్షణ అందించేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. యువతకు అందించే కోర్సుల వివరాలు, అర్హత, వసతి అంశాలను పూర్తిగా ప్లాన్ చేసుకోవాలని అన్నారు. జిల్లాలో ఉన్న వివిధ వర్గాల రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో సమ్మర్ సమయంలో నెల రోజుల పాటు ప్రత్యేక ప్రోగ్రాం క్రింద వివిధ కోర్సులలో శిక్షణ ఏర్పాటు చేయాలని అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు స్కిల్ అప్ గ్రెడేషన్, వారి వారసులకు కెరియర్ గైడెన్స్ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఐటీడీఏ ద్వారా శిక్షణా కార్యక్రమాలు, టీ ఐడియా, టి ప్రైడ్, పీఎం విశ్వకర్మ, పిఎంఎఫ్ఎంఈ, ఉపాధి కల్పన మొదలగు వివిధ కార్యక్రమాల వినియోగిస్తూ నైపుణ్య శిక్షణ కార్యక్రమాల అమలుకు చర్యలుచేపట్టాలని, సంపూర్ణ అవగాహనతో విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. రైతు వేదికలను వినియోగిస్తూ ఆధునిక సాగు పద్ధతులు, వివిధ పంటలు, హార్టికల్చర్, వ్యవసాయ అధికారి పరీక్షలపై అవగాహన కల్పన కార్యక్రమాలకు చర్యలు చేపట్టాలని అన్నారు. అధికంగా పంట పండిస్తున్న రైతుల సాగు పద్ధతులు అనుభవాలను ఇతరులకు తెలిసేలా చూడాలని అన్నారు. డి మార్ట్ వంటి వాణిజ్య కార్యకలాపాలకు వినియోగపడేలా కూరగాయల పెంపకం, పూల మొక్కల పెంపకం ప్రోత్సహించాలని అన్నారు.జిల్లాలో వివిధ శాఖల క్రింద చేపట్టే నైపుణ్య శిక్షణ కార్యక్రమాలపై ప్లాన్ ఆఫ్ యాక్షన్ తయారు చేయాలని సోమవారం మరోసారి సమావేశం నిర్వహించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి కె. సత్యనారాయణ, జిల్లా బీసీ సంక్షేమ అధికారి జి. జ్యోతి, ఎస్సి కార్పొరేషన్ ఈ.డి. నవీన్ బాబు, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి పురంధర్, మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ వి. విజేత, జిల్లా పరిశ్రమల అధికారి సీతారాం, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. సుజాత, ఐ.టి.ఐ. ప్రిన్సిపాల్ ఏ. శ్రీనివాస రావు, వ్యవసాయ, కార్మిక శాఖ, ఎస్టీ వెల్ఫేర్, డి.ఆర్.డి.ఓ కార్యాలయ, బ్యాంక్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.